


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


Voice of the leader

నటుడిగా, దర్శకుడిగా, తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సరికొత్త సాంకేతికతను పరిచయం చేసిన సాహస నిర్మాతగా అభిమానుల హృదయాల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన పద్మభూషణ్ కృష్ణ గారి జయంతి సందర్భంగా ఆయన సినీ రంగానికి చేసిన సేవలను స్మరించుకుందాం.

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# 'చంద్రాస్త్రం' తో వైసీపీకి మరణశాసనమే!


**మండువేసవిలో పన్నీటిజల్లు కురిపించిన టిడిపి మినీ మేనిఫెస్టో**

**ఇప్పటికే అంపశయ్యపై వున్న అధికారపార్టీ**

**తలసరి ఆదాయం పెంపు దిశగా టిడిపి సంక్షేమం**

**ప్రజలపై అదనపు భారం పడకుండా సంక్షేమం అమలుకు టిడిపి హామీ**

**టిడిపి మినీ మేనిఫెస్టో పై వైసీపీ లో అంతర్మధనం**



రాజమహేంద్రవరం మహానాడు తెలుగుదేశం పార్టీ శ్రేణులను ఉత్తేజితుల్ని చేసింది. మహానాడు సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా జరుగటం ఒక ఎత్తయితే దానిలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో పార్టీకి ఒక వరంగా మారింది. నాలుగేళ్లుగా ప్రభుత్వ విధానాలతో నరకయాతన అనుభవిస్తున్న రాష్ట్ర ప్రజానీకం హృదయాలపై మండువేసవిలో చిరుజల్లులు కురిపించినట్టయింది. సామాన్య, మధ్యతరగతి, పేద, బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఊరటనిచ్చే టిడిపి వాగ్దానాలు అధికార పార్టీ శిబిరంలో మృత్యుఘంటికలు మోగించాయి. ఇప్పటికే సరిదిద్దుకోలేనంత ప్రజావ్యతిరేకతతో అంపశయ్యపై వున్న అధికార పార్టీకి చంద్రబాబు తన విజన్ తో మరణశాసనం రాసినట్టయింది. ప్రధానంగా ఏ రాజకీయ పార్టీకి అయినా యువత, మహిళ, రైతు విభాగాలు ప్రాణప్రదమైనవి. ఈ మూడు విభాగాల పైనే రాజకీయ పార్టీల భవితవ్యం ఆధారపడి

VII లో

# చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్



## నారా లోకేష్ హామీ

**టిడ్కో ఇళ్లు, కామన్ వర్కింగ్ షెడ్లు ఏర్పాటు చేస్తాం**

**చేనేతను దత్తత తీసుకుంటా... సమస్యలన్నీ పరిష్కరిస్తా**

**చేనేత వస్త్రాలపై జిఎస్టీని ప్రభుత్వమే భరించేలా చేస్తాం**

**ముఖాముఖి సమావేశంలో యువనేత నారా లోకేష్**

తల్లి, చెల్లిని రోడ్డు మీదకి గెంటేసిన జగన్, తల్లి లాంటి కడప జిల్లాకు కూడా తీరని అన్యాయం చేశాడని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గం దేవగుడిలో చేనేత కార్మికులతో యువనేత నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో చేనేత కార్మికులు బాధితులు, కనీసం చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందుల పై సమీక్ష చేసే తీరిక కూడా జగన్ కు లేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా చేనేత ను నేను దత్తత తీసుకుంటున్నాను. చేనేత పై ఉన్న 5 శాతం

VII లో

# పేదలపై ధరాభారం లేని వ్యవస్థ ఏర్పాటు

## మహానాడులో టిడిపి కీలక తీర్మానం

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రస్తుతం విద్యుత్ ఛార్జీలు 7 సార్లు పెరగటంతో పాటు ప్రజలపై అన్నిరకాల పన్నులు విధించారు. నాలుగేళ్లుగా ప్రజలపై బాదుడే, బాదుడు, పన్నుపోటు ప్రత్యక్షంగా కానవస్తోంది. ఈ స్థితిలో ప్రజల్ని ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ మహానాడు సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో పలు హామీలు పొందుపరచింది. విద్యుత్ ఛార్జీలు పెంచకుండా వుండటంతో పాటు, ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి నిత్యవసరాల ధరల నియంత్రణకు చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని మహానాడు వేదికగా వెల్లడించింది. ధరలు, ఛార్జీలు నియంత్రణలో పెట్టి పేదలపై భారం లేని వ్యవస్థల్ని ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఈ మేరకు రాజమహేంద్రవరం మహానాడు లో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

(తీర్మానం పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)



స్వీట్స్ తీసుకో స్వీట్స్, హత్యకేసులో మా నాయకుణ్ణి అరెస్టు చేయొద్దని తీర్పు వచ్చింది!

# సత్తెనపల్లి టిడిపి ఇంచార్జీగా కన్నా

## నియామకపు ఉత్తర్వులు జారీ చేసిన అచ్చెన్నాయుడు



**వ్యూహాత్మకంగానే కన్నాను ఎంపిక చేసిన చంద్రబాబు**

**రాష్ట్రవ్యాప్తంగా బలమైన సంకేతమిచ్చిన టిడిపి**

**హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులు**

**ఉమ్మడి గుంటూరు జిల్లాపై ప్రభావం**

తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి అసెంబ్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా సీనియర్ నాయకుడు, మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న సత్తెనపల్లి అసెంబ్లి సెగ్మెంట్ కు కన్నా లక్ష్మీనారాయణను టిడిపి ఇంచార్జ్ గా నియమించటం ప్రాధాన్యత సంతరించుకున్నది. ఈ స్థానం కోసం పార్టీకి చెందిన పలువురు నాయకులు పోటీ పడినప్పటికి అన్నికోణాలలో పరిశీలించి పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, సత్తెనపల్లి ఇంచార్జ్ గా కన్నాను నియమించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాటు మంత్రిగా పనిచేయటమే గాక, ఒక జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన కన్నాను సత్తెనపల్లి నియోజకవర్గ

2లో

చైతన్యరథం

# ఉత్సాహంగా సాగిన యువగళం పాదయాత్ర

- ప్రొద్దుటూరు నియోజకవర్గంలో లోకేష్ కు ఘనస్వాగతం
- నీరాజనాలు పలికిన మహిళలు, యువకులు, కార్యకర్తలు



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 112వరోజు ఉత్సాహంగా సాగింది. దారిపొడవునా యువకులు, మహిళలు, వృద్ధులు యువనేతకు నీరాజనాలు పట్టారు. పార్టీ కార్యకర్తలు గజమాలతో సత్కరించి ఆనందంతో కేరింతలు కొట్టారు. దేవగుడి సుంకులాంబ ఆలయం వద్ద క్యాంప్ సైట్ లో తొలుత చేనేత కార్మికులతో సమావేశమైన లోకేష్ వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం



యువనేతకు దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు ఎదురేగి తమ సమస్యలు చెప్పుకున్నారు. చౌడూరులో యువగళం పాదయాత్ర ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకర్గంలోకి ప్రవేశించింది. ప్రొద్దుటూరు టిడిపి ఇన్ చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో భారీఎత్తున కార్యకర్తలు, అభిమానులు యువనేతకు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యేలు వీరశివా రెడ్డి,



వరదరాజుల రెడ్డి, టిడిపి నేత సిఎం సురేష్ నాయుడు, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు యువనేతను స్వాగతించారు. వివిధ గ్రామాల ప్రజలు, రైతులు, చేనేతలు, ఎంఆర్ పిఎస్ కార్యకర్తలు యువనేతకు వినతిపత్రాలు సమర్పించారు. మరో ఏడాదిలో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలను పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చి యువనేత ముందుకు సాగారు. దేవగుడి నుంచి ప్రారంభమైన పాదయాత్ర సలివెందుల, దేవగుడి



క్రాస్, ప్రొద్దుటూరు నియోజకవర్గం చౌడూరు, శంకరాపురం, పెద్దశెట్టిపల్లి, నరసింహాపురం మీదుగా చౌటపల్లి బాక్స్ క్రికెట్ ప్రాంగణం వద్ద విడిది కేంద్రానికి చేరుకొంది. 112వరోజు బుధవారం నాడు యువనేత లోకేష్ 10.3 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు మొత్తం 1446.1 కి.మీ. మేర యువగళం పాదయాత్ర పూర్తయింది. 113వరోజు పాదయాత్ర (గురువారం) ప్రొద్దుటూరు పట్టణంలో కొనసాగనుంది.

యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

బిల్లులు ఇవ్వలేదు, పొలం లాగేశారు!

-పి.అశోక్ కుమార్, చక్రాయపేట, పులివెందుల.

గత ప్రభుత్వంలో నీరు-చెట్టు పథకం కింద రూ.15లక్షల అప్పుతెచ్చి చెక్ డ్యామ్ లు, కల్వర్టులు 15లక్షలు పనిచేశాను. ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదు. నదీ పోరంబోకులో 5ఎకరాల భూమి ఉంది. ఈ ప్రభుత్వం దానిని కూడా రద్దుచేశారు, వైసిపి వారివి అలాగే ఉంచారు. అడిగినందుకు 7రోజులు జైలులో పెట్టి, ఎస్సీ ఎట్రాసిటీ చట్టం బనాయించారు. అన్నివిధాలా చితికిపోయాడు. బతుకుబండి లాగడం కష్టంగా ఉంది. పొలం కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారు



-వెంకటకృష్ణారెడ్డి, సలివెందుల, జమ్మలమడుగు

నాకు 100 ఎకరాల పొలం ఉంది. నా భూమి చుట్టుపక్కల వైసిపి వారు కొన్నారు. గట్లవెంట ఆక్రమణలకు ప్రయత్నిస్తున్నారు. 2ఎకరాలు ఇప్పటికే కబ్జా చేశారు. ఎందుకు గట్లు జరుపుతున్నారని అడిగితే ఎమ్మెల్యేకి చెప్పి బొక్కలో వేస్తామని బెదిరిస్తున్నారు. విఆర్ ఓ పట్టించుకోలేదు. మైలవరం కాల్వ నుంచి మా



పొలాలకు నీరు వస్తోంది. కాల్వ పూడిక తీయలేదు. నీటితీరువా మాత్రం ఏడాదికి 20వేలు కట్టించుకుంటున్నారు.

నేను దరఖాస్తుచేస్తే, అవినాష్ కు లీజు మంజూరుచేశారు

-నిర్మల్ కుమార్ నాయక్, పుంగనూరు.

2019లో 2హెక్టార్లలో కలర్ గ్రానైట్ కోసం దరఖాస్తు చేసుకున్నాను. పరిశీలనలో ఉందని నాన్చుకుంటూ వచ్చాడు. ఎంపి అవినాష్ రెడ్డి 2018లోనే దరఖాస్తు చేసుకున్నట్లు రికార్డులు సృష్టించి ఆయనకు 20 హెక్టార్లలో లీజుకు ఇచ్చారు. మా అన్న బాలాజీకి కూడా మైనింగ్ ఉంది. కోటివిలువచేసే మైనింగ్ క్వారీని 7లక్షలు ఇచ్చి బెదిరించి లాగేసుకున్నారు. ఆ మైనింగ్ క్వారీ సమీపంలోనే కోళ్లఫారం ఉంది. బ్లాస్టింగ్ చేసినపుడు పెద్దరాళ్లు వచ్చి పడుతున్నాయి. అడిగితే పడతాయి నీకు దిక్కున్నచోట చెప్పుకో అంటున్నారు.

లారీలు నడిపే పరిస్థితి కన్పించడం లేదు

-గురప్ప, లారీ ఓనరు, జమ్మలమడుగు.

నేను దళితుడ్ని, నాకు 2లారీలు ఉన్నాయి. గతంలో సిద్ధవరం నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు రేషన్ బియ్యం తోలేవాడ్ని, ఈ ప్రభుత్వం వచ్చాక తీసేసింది. ఐరన్, వాటర్ బాటిల్స్, ఇతర కిరాయిలు వచ్చేవి. టోల్ గేట్ల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు. లైసెన్సు లేకపోతే 5వేలు ఫైన్ వసూలు చేస్తున్నారు. 2010 కి ముందు ఉన్న లారీలకు గతంలో రెండేళ్లకోసారి రెన్యువల్, ఇప్పుడు ఏడాదికి ఒకసారి రెన్యువల్ చేయాలని నిబంధన మార్చారు. గతంలో ఫైన్ వెయ్యి ఉండేది, ఇప్పుడు 10వేలు చేశారు. గతంలో మా పిల్లలు బెస్ట్ ఎవైలబుల్ స్కూల్ లో చదువుకునేవారు. ఇప్పుడు రూ.50వేలు కట్టి ప్రైవేటు స్కూలులో చదివించుకుంటున్నారు. ఆదాయం తగ్గిపోవడంతో కుటుంబపోషణ భారంగా మారింది.





చైతన్యరథం

# పేదలపై ధరాభారం లేని వ్యవస్థ ఏర్పాటు
# మహానాడులో టిడిపి కీలక తీర్మానం

ఆంధ్రప్రదేశ్ తీర్మానాలు

## 1. ధరలు, పన్నులు, ఛార్జీల బాదుడే బాదుడు




| | |
|---|---|
| పెరిగిన ధరల వల్ల ఒక్కో కుటుంబంపై నెలకు అదనపు భారం | రూ.5,000 |
| ఏడాదికి ఒక్కో కుటుంబంపై పెరిగిన ధరల భారం రూ.5000 x 12 = | రూ.60,000 |
| నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై ధరల భారం | రూ.2,40,000 |
| నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై పన్నుల భారం | రూ.1,52,413 |
| నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై అప్పు | రూ.3,94,000 |
| నాలుగేళ్లలో ఒక్కో కుటుంబంపై మొత్తం భారం | రూ.7,86,413 |

డీబీటీ ద్వారా నాలుగేళ్లలో రూ.2లక్షల కోట్లు ఇచ్చి, ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల పెంపుతో ఒక్కో కుటుంబంపై రూ.7,86,000 చొప్పున భారం మోపారు. ఇచ్చింది గోరంత.. దోచింది కొండంత.

చంద్రన్న ఐదేళ్లలో రూ.7.08 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు పెట్టి అందులో సంక్షేమ పథకాల కోసం రూ.3లక్షల కోట్లు ఖర్చు చేశారు. జగన్ రెడ్డి నాలుగేళ్లలోనే రూ.9.48 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేసి సంక్షేమానికి చేసిన ఖర్చు రూ.2.10 లక్షల కోట్లు మాత్రమే. అన్న క్యాంటీన్లు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ లాంటి చంద్రన్న అమలు చేసిన



చైతన్యరథం

# పేదలపై ధరాభారం లేని వ్యవస్థ ఏర్పాటు మహానాడులో టిడిపి కీలక తీర్మానం

118కి పైగా సంక్షేమ పథకాల్ని జగన్ రెడ్డి రద్దు చేశాడు. అమ్మఒడిలో రూ.13వేలు ఇచ్చి నాన్న బుడ్డీలో రూ.70వేలు కొట్టేస్తున్నాడు. నవరత్నాలు నవమోసాలయ్యాయి. ప్రచారం కొండంత.. ఇచ్చేది రవ్వంత.

**జగన్ రెడ్డి పాలనలో పన్నులు, ఛార్జీల బాదుడుతో వేసిన భారం**

| | |
|---|---|
| విద్యుత్ భారాలు | రూ.57,000 కోట్లు |
| మద్యం అమ్మకాల విలువ | రూ.1,22,000 కోట్లు |
| సిమెంట్ అమ్మకాల్లో కమిషన్ | రూ.12,000 కోట్లు |
| ఇసుక ధరల పెంపు – కమిషన్లు | రూ.12,000 కోట్లు |
| ఆస్తి పన్ను పెంపు | రూ.8,000 కోట్లు |
| ఆర్టీసీ ఛార్జీల పెంపు | రూ.2,000 కోట్లు |
| పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ద్వారా | రూ.2,000 కోట్లు |
| పరిశ్రమలకు ఎనర్జీ డ్యూటీ | రూ.3,000 కోట్లు |
| యూజర్ ఛార్జీల పెంపు | రూ.2,400 కోట్లు |
| చెత్త పన్ను | రూ.750 కోట్లు |
| రేషన్ సరుకుల ధరల పెంపు | రూ.747 కోట్లు |
| వాహనాలపై పన్నులు | రూ.800 కోట్లు |
| వంట గ్యాస్ ధరల పెంపు | రూ.200 కోట్లు |
| వృత్తి పన్ను | రూ.161 కోట్లు |
| **మొత్తం** | **రూ.2.23 లక్షల కోట్లు** |

**ప్రజలపై జగన్ రెడ్డి మోపిన విద్యుత్ భారాలు :**

| | |
|---|---|
| 42 నెలల్లో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంపు భారం | రూ.18,093 కోట్లు |
| పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు | రూ.36,261 కోట్లు |
| క్విడ్ ప్రో కో ద్వారా హిందుజాకు చెల్లింపులు | రూ.2,834 కోట్లు |
| **మొత్తం భారం** | **రూ.57,188 కోట్లు** |

2019 మే నాటి విద్యుత్ ఛార్జీలతో పోల్చితే వైసీపీ ప్రభుత్వం వినియోగదారులపై మూడు రెట్లు అధికంగా భారం వేస్తున్నారు. చంద్రన్న పాలనలో రూ.500 వచ్చే కరెంటు బిల్లు జగన్ రెడ్డి పాలనలో రూ.1500కి పెరిగింది. ప్రజలపై ఎటువంటి భారాలు మోపకుండానే చందన్న ప్రభుత్వం ఐదేళ్లలో 10 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి చేసింది. బినామీ కంపెనీల నుండి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయడం, సోలార్, విండ్ విద్యుత్ పీపీఏలు రద్దు చేయడం, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల సామర్థ్యానికి తగ్గట్లు ఉత్పత్తి చేయకపోవడం వంటి కారణాల వలనే ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం పెరిగింది.





చైతన్యరథం

# పేదలపై ధరాభారం లేని వ్యవస్థ ఏర్పాటు మహానాడులో టిడిపి కీలక తీర్మానం

**పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో భారం**

పెట్రోల్‌పై వ్యాట్ 31.50% నుండి 35.20%కి పెంచారు. డెవలప్ మెంట్ సెస్ రూ.4, రోడ్‌సెస్ రూపాయి వసూల్ చేస్తున్నారు. (35.20Vat+Rs.4+Rs.1). డీజిల్ పై వ్యాట్ 22.25% నుండి 27%కి పెంచారు. డెవలప్ మెంట్ సెస్ పేరుతో రూ.4, రోడ్ సెస్ రూపాయి వసూల్ చేస్తున్నారు. (27Vat+Rs.4+Rs%.1). రోడ్ సెస్ వసూల్ చేస్తున్నా ఏ రోడ్డుపై కూడా తట్ట మట్టి వేయలేదు. కేంద్రం ఎక్సైజ్ డ్యూటీ (రూ.7) తగ్గించగా, 23 రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాయి. ఏపీలో ఒక్క పైసా కూడా తగ్గించలేదు.

**పెట్రోల్ డీజిల్ ధరల్లో ఏపీ దేశంలోనే మొదటి స్థానం :**

పెట్రోల్-డీజిల్ ధరలు - **Ap Vs Other States (02.05.2023)**

| రాష్ట్రం | పెట్రోల్ | డీజిల్ |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ (విజయవాడ) | రూ.111.50 | రూ.99.27 |
| కర్ణాటక (బెంగళూరు) | రూ.101.94 | రూ.87.89 |
| ఒడిశా (భువనేశ్వర్) | రూ.103.01 | రూ.94.58 |
| తమిళనాడు (చెన్నై) | రూ.102.86 | రూ.94.46 |
| కేరళ (త్రివేండ్రం) | రూ.107.40 | రూ.96.23 |
| మహారాష్ట్ర (ముంబై) | రూ.106.31 | రూ.94.27 |
| ఢిల్లీ | రూ.96.72 | రూ.89.62 |

**వంట గ్యాస్‌పై జగన్ బాదుడు :**

ఆడపడుచుల కోసం పొగ రహిత వంటగది దీపం పథకాన్ని 1999లో చంద్రబాబుగారు ప్రారంభించారు. 2014-19 మధ్య 31 లక్షలకు పైగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసి 2017 నాటికి పొగ రహిత రాష్ట్రంగా ఏపీని ప్రకటించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వంట గ్యాస్‌పై వ్యాట్‌ను 14.5శాతం నుండి 24.5 శాతానికి పెంచి గ్యాస్‌పై వంట అంటేనే ప్రజలు భయపడే పరిస్థితి కల్పించారు.

**మద్యం ధరలు పెంచి రూ.42వేల కోట్లు లూటీ :**

మద్యపాన నిషేదం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి.. తన బినామీల చేత కల్తీ మద్యం తయారు చేయించి ప్రజల ప్రాణాల్ని హరిస్తున్నారు. నాసిరకం మద్యంతో మహిళల మాంగళ్యాలు తెంచుతున్నారు.

జగన్ రెడ్డి ప్రభుత్వం విక్రయించే కల్తీ మద్యం త్రాగి 86 మంది చనిపోయారు. మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్‌కి అనుమతి ఇవ్వకపోవడంతో ప్రభుత్వ ఖజనాకు వెళ్లాల్సిన ఆదాయం రూ.28 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కి మళ్లింది. మద్యం డిస్టలరీల నుండి కమీషన్ల రూపంలో రూ.13,500 కోట్లు... మొత్తం కలిపి రూ.41,500 కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు చేరింది. నాలుగేళ్లలో రూ.1,22,000 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి.





చైతన్యరథం

# పేదలపై ధరాభారం లేని వ్యవస్థ ఏర్పాటు
# మహానాడులో టిడిపి కీలక తీర్మానం

**ఇసుక ధరలు పెంచి రూ.12వేల కోట్లు దోపిడీ :**

తెలుగుదేశం హయాంలో ఉచితంగా అందే ఇసుకపై విమర్శలు చేసి, అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల్ని బలితీసుకున్నారు. గతంలో లారీ రూ.5వేలకు అందే ఇసుక రూ.50 వేల నుండి రూ.లక్ష చేసి పొరుగు రాష్ట్రాలకు అమ్ముకుంటున్నారు. కమీషన్ల కోసం నాలుగేళ్లలో మూడు సార్లు ఇసుక పాలసీలు మార్చి తన బినామీ కంపెనీలకు కట్టబెట్టి రూ.12వేల కోట్లు కమిషన్ల రూపంలో కొల్లకొట్టారు.

**సిమెంట్ ధరలు రెట్టింపు - భారతి సిమెంట్స్‌కు లాభాల పంట :**

సిమెంట్ సిండికేట్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పనులకు భారతి సిమెంట్ మాత్రమే సరఫరా చేస్తూ రూ.12వేల కోట్లు దోచుకున్నారు. 2020 ఏప్రిల్ – జనవరి 2021 మధ్య రాష్ట్ర ప్రభుత్వ మొత్తం సిమెంట్ ఆర్డర్లలో 2,28,370.14 మెట్రిక్ టన్నుల కొనుగోలు ఆర్డర్లు ఒక్క భారతి సిమెంట్స్‌కే కట్టబెట్టి ప్రభుత్వ సొమ్మును భారతి సిమెంట్స్‌కు కట్టబెట్టారు.

**వాహన మిత్రతో డ్రైవర్‌కు రూ.10 వేలు ఇచ్చి లక్ష కొట్టేస్తున్నారు**

**వాహన మిత్ర - కేస్ స్టడీ**

| | |
|---|---|
| వాహన మిత్ర ద్వారా ఇస్తున్నది రూ.10,000 | పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల భారం ఏడాదికి........... రూ.25,000 |
| | పోలీస్ & RTO జరిమానాలు.......................... రూ.10,000 |
| | పెరిగిన మద్యం వల్ల భారాలు ............................ రూ.70,000 |
| | ఫిట్ మెంట్, బ్రేక్ సర్వీస్, గ్రీన్ ట్యాక్స్ ..................... రూ.5,000 |
| | గుంతల రోడ్ల వల్ల పెరిగిన రిపేర్ల ఖర్చు ................. రూ.15,000 |
| | మొత్తం .............................. రూ.1,25,000 |

**"వాహన మిత్రతో ఇచ్చేది రూ.10వేలు కొట్టేస్తున్నది రూ.లక్ష పేదల ద్రోహి జగన్ రెడ్డి"**

**తీర్మానం :**

నాలుగేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలపై బాదుడు, పన్ను పోటు ప్రత్యక్షంగా చూశాం. పేదల్ని సుసంపన్నుల్ని చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పని చేస్తోంది. గతంలోనూ అదే సంకల్పంతో పని చేసింది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని సవాల్ చేసి చూపించాం. అలాంటి పరిస్థితులు మళ్లీ సృష్టిస్తాం. ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి నిత్యావసరాల ధరల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. ధరలు, ఛార్జీలు నియంత్రణలో పెట్టి పేదలపై భారం లేని వ్యవస్థల్ని ఏర్పాటు చేస్తామని మహానాడు తీర్మానిస్తున్నది.



# గ్రామాల్లో మౌలికసదుపాయాలకు పెద్దపీట

నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం జమ్మలమడుగు నియోజకవర్గం సలివెందుల గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో ఉన్న కోనేరుకు మరమ్మతులు చేసి, కోనేరు చుట్టూ ప్రహరీగోడ నిర్మించాలి. శ్మశానవాటికకు చుట్టూ ప్రహరీగోడ ఏర్పాటుచేయాలి. సుంకులాంబ గుడిపక్కన ఉన్న గ్రామపంచాయితీ స్థలంలో కమ్యూనిటీ హాలు ఏర్పాటుచేయాలి. సలివెందులలోని శంకర్ రెడ్డి కాలనీ నుంచి దేవగుడి వరకు డ్రైనేజి ఏర్పాటుచేయాలి. సలివెందుల నుంచి గ్రామ పొలాల్లోకి వెళ్లేందుకు వీలుగా రోడ్లు ఏర్పాటుచేయాలి. గ్రామంలో సిసి రోడ్లు నిర్మించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను పూర్తిగా నిర్వీర్యం చేశారు. గ్రామపంచాయితీలకు చెందాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.8660 కోట్లు దారిమళ్లించారు. జగన్ నిర్వాకం కారణంగా గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా పంచాయితీల వద్ద నిధుల్లేని పరిస్థితి నెలకొంది. పలువురు సర్పంచ్ లు పరువు కోసం సొంతడబ్బులు ఖర్చుపెట్టి పనులుచేసి, బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. టిడిపి హయాంలో ఫైనాన్స్ కమిషన్ నిధులకు అదనంగా రాష్ట్రప్రభుత్వం తరపున నిధులు మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ. సిమెంటు రోడ్లు, 30లక్షల ఎల్ ఇడి విద్యుత్ దీపాలు ఏర్పాటుచేశాం. సలివెందుల గ్రామ కోనేరు, శ్మశాన వాటికలకు ప్రహరీగోడలు నిర్మిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## కల్తీ విత్తనాలు, పురుగుమందుల మాఫియాపై ఉక్కుపాదం

నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చాక కల్తీ విత్తనాలు, పురుగుమందుల మాఫియాపై ఉక్కుపాదం మోపుతా అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం ప్రొద్దుటూరు నియోజకవర్గం చౌడూరు గ్రామరైతులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామం రైతులు పత్తిరైతులు తీవ్రంగా నష్టపోయారు. విత్తనాల్లో నాణ్యత లేక దిగుబడి పూర్తిగా పడిపోయింది. ఎకరానికి 18క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా కేవలం 2క్వింటాళ్లే వచ్చింది. ఎకరం పంటకు రూ.35వేలు ఖర్చు అయితే దిగుబడిపై కేవలం రూ.12వేలు వచ్చింది. కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారు. పత్తి ధర కేజీ రూ.120 నుండి రూ.62కు పడిపోయింది. పత్తికి మద్దతు ధర కల్పించాలి. రైతులకు వ్యవసాయ పనిముట్లను వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది. మేం అధికారంలోకి వచ్చాక పత్తి రైతుల సమస్యల్ని పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయ రంగం కుదేలైంది. అసమర్థ విధానాలతో రైతాంగం ఆత్మహత్యల్లో ఏపీని దేశంలోనే ముందు వరుసలో నిలిపారు. దేశం మొత్తమ్మీద అప్పుల్లో ఏపి రైతులు మొదటిస్థానంలో ఉన్నారు. రూ.3.500కోట్లు ధరల స్థిరీకరణ నిధి పెడతానన్న ఎన్నికల తర్వాత మాటతప్పి మడమతిప్పారు. కమీషన్ల కోసం కల్తీవిత్తనాల మాఫియాను అధికారపార్టీ నేతలే పెంచి పోషిస్తున్నారు. ఏపి సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

## అప్కో ద్వారా చేనేత వస్త్రాల కొనుగోలుకు చర్యలు

నారా లోకేష్ వెల్లడి

ఆప్కోద్వారా చేనేత వస్త్రాల కొనుగోలుకు చర్యలు తీసుకుని, ముడిసరుకు కొనుగోలుకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం ప్రొద్దుటూరు నియోజకవర్గం శంకరాపురంలో చేనేత కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వంలో మాకు అందించిన పథకాలను వైసీపీ ఆధికారంలోకి వచ్చాక రద్దు చేశారు. మీరు అధికారంలోకి వచ్చాక పవర్ లూమ్స్ సబ్సిడీలు పునరుద్ధరించాలి. పవర్ లూమ్స్, చేనేత కార్మికులకు పవర్ సబ్సిడీ ఇవ్వాలి. చేనేత వస్త్రాలను ఆప్కో కొనుగోలు చేసేలా జీఓ ఇవ్వాలి. చేనేత వస్త్రాలపై జీఎస్టీ ఎత్తివేయాలి. చేనేతలకు 2సెంట్ల స్థలంలో ఇళ్లు కట్టించి, చేనేత కాలనీలు ఏర్పాటు చేయాలి. కంటి చూపు కోల్పోయిన చేనేతలకు ఉచిత ఆపరేషన్లు చేయించి, పెన్షన్లు ఇవ్వాలి. మగ్గం నేసే వారికి మగ్గం సామాన్లు, నూలుపై సబ్సిడీ ఇప్పించాలి. వైసీపీ పాలనలో బీసీలపై అనేక దాడులు జరిగాయి. నందం సుబ్బయ్యను దారుణంగా చంపారు. టీడీపీ వచ్చాక బీసీలపై దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. చేనేతలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో అన్ని బిసి సామాజికవర్గాలతోపాటు చేనేతలు కూడా జగన్ మాయమాటలు నమ్మి మోసపోయారు. ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలను కనీసం పరామర్శించిన పాపాన పోలేదు. పరిహారం అందించలేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. చేనేతలు మగ్గాలు ఏర్పాటు చేసుకునేందుకు ఇంటిగ్రేటెడ్ భవనాలు నిర్మిస్తాం. ప్రతి చేనేత కార్మికుడికి ఇంటిస్థలం ఇచ్చి, ఇల్లు నిర్మిస్తాం. చేనేత వస్త్రాలను బ్రాండింగ్ చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం. చేనేతలకు హెల్త్ కార్డులు మంజూరుచేసి ఉచితంగా వైద్యసౌకర్యం కల్పిస్తాం. బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెచ్చి, దాడులకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకుంటాం.

## ఇసుక అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం

నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చాక పెన్నానదిలో ఇసుక అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపి, పొద్దుటూరు, పరిసర గ్రామాల ప్రజల తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం ప్రొద్దుటూరు నియోజకవర్గం పెద్దశెట్టిపల్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామానికి సరిహద్దులో పెన్నా నది ఉంది. అధికార పార్టీ నాయకులు పెన్నా నదిలో ఇసుకను అడ్డగోలుగా తవ్వి పక్క రాష్ట్రాల్లో అమ్ముకుంటున్నారు. పెన్నా నది నీళ్లపై ప్రొద్దుటూరు మున్సిపాలిటీ, రాజుపాలెం మండలంలోని 5 గ్రామాలు ఆధారపడి ఉన్నాయి. ఇసుక అధికంగా తవ్వడం వల్ల నీరు పూర్తిగా ఇంకిపోయే ప్రమాదం పొంచి ఉంది. రైతులు వ్యవసాయ భూమికి ఇసుకను తీసుకెళితే పోలీసులు కేసులు పెట్టి హింసిస్తున్నారు. రోజుకి వందల సంఖ్యలో వెళ్లే లారీలను మాత్రం పోలీసులు పట్టించుకోవడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలి అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో ఇసుక మొత్తాన్ని జగన్ అండ్ కో పొరుగు రాష్ట్రాలకు తరలిస్తూ అడ్డగోలు దోపిడీకి తెరలేపారు. గత నాలుగేళ్లలో ముఖ్యమంత్రి జగన్ ఇసుకపై రూ.10వేల కోట్లు దోచుకున్నారు. జగన్ రెడ్డి ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది అమాయకులు బలయ్యారు. ఇసుక పాలసీని సరళతరం చేసి స్థానికంగా ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తెస్తాం. పెన్నానది నుంచి రైతుల పొలాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా తోలుకునే అవకాశం కల్పిస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# 'చంద్రాస్త్రం' తో వైసీపీకి మరణశాసనమే!

(మొదటి పేజి తరువాయి)



వుంటుంది. నాలుగు దశాబ్దాలుగా టిడిపి ఈ పునాదులపైనే పటిష్ట రాజకీయ సౌధాన్ని నిర్మించుకున్నది. ఆ సౌధానికి సామాజిక న్యాయం అనే మూలసిద్ధాంతాన్ని సమన్వయం చేయటంతో టిడిపి జాతీయ స్థాయిలో ప్రబలశక్తిగా రూపుదిద్దుకున్నది. దశాబ్దాలు గడుస్తున్నప్పటికి టిడిపి ఈ మూల సిద్ధాంతాన్ని విస్మరించలేదు. టిడిపి చరిత్రలో ఇంతకుముందెన్నడూ చవిచూడని ఓటమి పొందినప్పటికి 40 శాతం ఓటుబ్యాంకు చెక్కు చెదరకపోవటమే అందుకు నిదర్శనం. టిడిపి మినీ మ్యానిఫెస్టో ప్రకటించగానే వైసీపీ నాయకులతో పాటు తటస్థవర్గ ప్రతినిధులమని చెప్పుకునే కొంతమంది కుహనా మేధావులు విమర్శల వర్షం కురిపించసాగారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చివేసింది. సంక్షేమం ముసుగులో సంక్షోభాన్ని సృష్టించిన విషయాన్ని మరువరాదు. ఏ సంక్షేమమైనా ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందేందుకు దోహదపడాలి. కానీ గత నాలుగేళ్లుగా దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు జరిపామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ హయాంలో అన్ని వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు ఎందుకు కుంచించుకు పోయాయి? ఇది దేనికి సంకేతం? ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. దీన్నిబట్టి చూస్తుంటే ప్రభుత్వం చెప్పుకునే సంక్షేమం అంతా కేవలం ప్రచారానికే పరిమితం అన్న విషయం అవగతం అవుతున్నది. ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే సంక్షేమం వల్ల ఒనగూడే లబ్ది కంటే అధికంగా వారి జీవన వ్యయం పెరిగిందనేది కాదనలేని వాస్తవం. ఏ ప్రభుత్వమైనా ప్రజల తలసరి ఆదాయం పెంపుపై దృష్టి సారించాలి. కానీ అందుకు భిన్నంగా వైసీపీ ప్రభుత్వం తలసరి అప్పు పెంపుపై దృష్టి సారించినట్లు భావించాల్సి వుంది. సంపద సృష్టి జరుగకుండా, జీవన ప్రమాణాలు పెంపొందించకుండా కేవలం రాజకీయ లబ్దికోసం అమలు జరిపే సంక్షేమ కార్యక్రమాల వల్ల ఏమాత్రం ప్రయోజనం వుండదనే విషయం వర్తమాన పరిస్థితులు రుజువుచేస్తున్నాయి.

అయితే తెలుగుదేశం పార్టీ రాజకీయ లబ్దికోసం పాకులాడకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు జరిపింది. 1983 లో తొలిసారి అధికారంలోకి వచ్చిన టిడిపి సంక్షేమాన్ని అసలైన భాష్యం ఇచ్చింది. అప్పట్లో ప్రవేశపెట్టిన రెండు రూపాయలకే కిలోబియ్యం. జనతా వస్త్రాలు, పక్క గృహ నిర్మాణం, తెలుగు గ్రామీణ క్రాంతిపథం. రూ.50 లకే హార్స్ పవర్ విద్యుత్ వంటి పథకాలతో పాటు మహిళలకు ఆస్తిలో హక్కు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ లు, వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ లు వంటి నిర్ణయాలు సామాజిక మార్పుకు దోహదపడ్డాయి. గత నాలుగు దశాబ్దాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారినా టిడిపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఆలంబనగా నిలిచాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత సంక్షేమానికి మరింత విస్తృతి ఏర్పరచి. పాలనలో పారదర్శకత పెంచారు. ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరగటమేగాక, తలసరి ఆదాయం సైతం పెరిగింది. సంపద సృష్టించటం, దానిని పేదలకు పంచటం ఒక్క చంద్రబాబుకే చెల్లింది. అందుకే ఇప్పటికీ దేశ, విదేశాలలో సంపదసృష్టి కర్తగా, దార్శనికునిగా చంద్రబాబుకు మంచి గుర్తింపు వుంది. సైబరాబాదు మహానగరం చంద్రబాబు దార్శనికతకు సజీవ తార్కాణంగా నిలిచింది. అదే క్రమంలో నవ్యాంధ్రకు రాజధానిగా అమరావతి తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించారు. అయితే క్షుద్ర రాజకీయం కారణంగా లక్ష్యం నెరవేరలేదు. చంద్రబాబు లక్ష్య సాధనలో జాప్యం జరిగినప్పటికి. రాష్ట్ర భవిష్యత్ కు అది అనివార్యం అని ప్రతి ఒక్కరూ అంగీకరిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే చంద్రబాబు ప్రజానీకానికి భరోసా కలిగించే రీతిలో మచ్చుకు కొన్ని పథకాలు ప్రకటించారు. సహజంగానే సంక్షేమ పథకాలు ప్రకటించగానే పన్నుల భారం పెరుగుతుందనే సందేహం అందరిలో కలుగుతుంది. వర్తమాన అనుభవాలే అందుకు నిదర్శనం. అదే క్రమంలో చంద్రబాబు తాజాగా ప్రకటించిన పథకాల కారణంగా పన్నులు పెరగగలవన్న సందేహాన్ని పలువురు లేవనెత్తారు. అయితే ఆ సందేహాలకు మహానాడు వేదికగానే చంద్రబాబు సమాధానం ఇచ్చారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మాటిచ్చిన విధంగానే విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ఈ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత అదే విధానానికి కట్టుబడి వుంటామని టిడిపి మహానాడు తీర్మానంలో స్పష్టం చేసింది. పన్నుల విధానాన్ని క్రమబద్ధీకరిస్తామని తీర్మానంలో పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు పెరిగిన నిత్యవసర ధరలను అదుపులో వుంచేందుకు పటిష్టమైన వ్యవస్థను రూపొందించగలమని మహానాడు తీర్మానంలో టిడిపి హామీ ఇచ్చింది. టిడిపి తొలిసారి అధికార పగ్గాలు చేపట్టినప్పుడు రాష్ట్ర బడ్జెట్ రూ. 900 కోట్లుగా వుండేది. దానిలో సంక్షేమ పథకాల అమలుకు రూ.450 కోట్లు కేటాయినట్లు అవగతం అవుతుంది. ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ విలువ రెండున్నర లక్షలకు పైగా చేరుకుంది. ఆ బడ్జెట్ లో కేటాయింపులను క్రమబద్ధీకరించటం ద్వారా సంక్షేమ బడ్జెట్ కు లోటు లేకుండా చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఏదేమైనా తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో అధికార పార్టీలో అంతర్మథనానికి దారితీసిందని చెప్పవచ్చు.

# చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

(మొదటి పేజి తరువాయి)

జీఎస్టీ భారం పడకుండా చేస్తాం. చేనేత కార్మికులకు టిడ్కో ఇళ్లు, కామన్ వర్కింగ్ షెడ్లు ఏర్పాటు చేస్తాం. చంద్రన్న భీమా పథకాన్ని మళ్లీ ప్రవేశ పెడతాం. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మగ్గాల సంఖ్య తగ్గిపోయింది. ప్రభుత్వం నుండి సాయం లేక చేనేత కార్మికులు ఇతర రంగాలకు వెళ్లిపోతున్నారు. మగ్గం ఉన్న చేనేత కార్మికులకు 200 యూనిట్ల విద్యుత్ అందజేస్తామని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతపై ఆధారపడిన రంగులు అద్దే కార్మికుల దగ్గర నుండి మాస్టర్ వీవర్ వరకూ అందరిని ఆదుకుంటాం. చేనేత క్లస్టర్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక బ్రాండింగ్ ఏర్పాటు చేస్తాం. జగన్ పరిపాలనలో చేనేత ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్టుబడి తగ్గిస్తాం. నేతన్న నేస్తం అందరికీ ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం సొంత మగ్గం ఉంటేనే ఇస్తానని కండిషన్స్ పెట్టాడు జగన్. టిడిపి హయాంలో ఏడాదికి అన్ని సబ్సిడీలు కలిపి ఏడాదికి నేతన్నకి సుమారుగా రూ.50 వేలు లబ్ది చేకూరింది. ఇప్పుడు జగన్ పాలనలో కనీసం మేము చేసిన దాంట్లో 10 శాతం కూడా ఇవ్వలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున చేనేత కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

### చేనేతల సమస్యలపై అవగాహన ఉంది

చేనేత కార్మికుల సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని లోకేష్ చెప్పారు. చేనేత కార్మికులను ఆదుకుంది టిడిపి. పద్మశాలి సామాజిక వర్గాన్ని ఆర్థికంగానూ,




రాజకీయంగానూ ఆదుకుంది టిడిపి. జనతా వస్త్రాల పథకంతో చేనేత కు చేయూత ఇచ్చింది అన్న ఎన్టీఆర్. రూ.110 కోట్ల రుణమాఫీ చేసింది టిడిపి. యార్న్, కలర్, పట్టు సబ్సిడీ లు ఇచ్చింది టిడిపి. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత సబ్సిడీలు ఎత్తేసారు. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలకి ఒక్క రూపాయి జగన్ ప్రభుత్వం సాయం చెయ్యలేదు. ఆప్కో ని నిర్వీర్యం చేసారు. ఆప్కో చేనేత కార్మికులందరికీ బకాయి పడింది. టిడిపి అధికారంలోకి ఉన్నప్పుడు క్లస్టర్స్ ఏర్పాటు చేశాం. నైపుణ్య శిక్షణ తో పాటు మగ్గం కొనుక్కోడానికి సాయం అందించాం. సబ్సిడీ లో చేనేత కార్మికులకు అనేక పరికరాలు అందించాం. జగన్ ప్రభుత్వం చేనేత కార్మికులకు సబ్సిడీ రుణాలు, పరికరాలు ఇవ్వడం లేదన్నారు.

### ముఖాముఖి సమావేశంలో చేనేతల అభిప్రాయాలు

దేవగుడిలో చేనేతలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పలువురు చేనేతలకు తమ అభిప్రాయాలను యువనేత లోకేష్ ముందుంచారు. శ్రీనివాసులు మాట్లాడుతూ టెక్స్ టైల్ పార్క్ లో కంపెనీలు రాక ఉపాధి అవకాశాలు రావడం లేదన్నారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఇళ్లు లేక ఇబ్బంది పడుతున్నాం. షెడ్లు నిర్మాణానికి ప్రభుత్వం ఎటువంటి సాయం అందించడం లేదని తెలిపారు. రామచంద్ర మాట్లాడుతూ లో ఓల్టేజ్ కారణంగా ఇబ్బంది పడుతున్నాం. మా ఉత్పత్తుల నాణ్యత తగ్గిపోతుందని చెప్పారు. నాగ లక్ష్మయ్య మాట్లాడుతూ చేనేతపై ఆధారపడిన అనేక రంగాల వారు ఉన్నారు. కేవలం నేత నేసే వారికి మాత్రమే సాయం అందిస్తున్నారు. అది కూడా అరకొరగా సొంత మగ్గం ఉన్న వారికే ఇస్తున్నారని అన్నారు. షరీఫ్ మాట్లాడుతూ అన్ సీజన్ లో మాకు ఉపాధి ఉండటం లేదు. వైసిపి ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం అందడం లేదన్నారు. వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సబ్సిడీ రుణాలు అందడం లేదని చెప్పారు. సురేష్ మాట్లాడుతూ చేనేత ముడి సరుకుల రేట్లు జగన్ ప్రభుత్వంలో విపరీతంగా పెరిగిపోయాయన్నారు. తిరుమల్ దాస్ మాట్లాడుతూ జీఎస్టీ చేనేత కు పెను భారంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు.

# అమరావతి నిర్మాణానికి తెలుగు ఎన్ఆర్ఐ భారీ విరాళం







## కోటి రూపాయాల విరాళం ప్రకటించిన డాక్టర్ హేమప్రసాద్ యడ్ల

మేరీల్యాండ్(అమెరికా)లో రాజధాని అమరావతి నిర్మాణానికి కోటి రూపాయల విరాళం ఇవ్వనున్నట్లు డాక్టర్ హేమప్రసాద్ యడ్ల తెలిపారు. మేరిల్యాండ్‌లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మేరిల్యాండ్ టీడీపీ అధ్యక్షులు రాజా రావులపల్లి అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ హేమప్రసాద్ యడ్ల, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ **హేమప్రసాద్ యడ్ల మాట్లాడుతూ..** చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం, రాజధాని అభివృద్ధి చెందుతుంది. ఆ దిశగా ప్రతి ప్రవాసాంధ్రుడు పనిచేయాలి. అమెరికాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించడం తెలుగు వారందరికీ గర్వకారణం. ఏనాటికైనా తెలుగువారు అమెరికా అధ్యక్షులు కావాలని ఎన్టీఆర్ ఆకాంక్షించావాన్నారు. ఎన్టీఆర్ తో తన అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

**మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ..** ఒక శకం ముగిసింది ఒక తార రాలిపోయింది. ఒక గొంతు మూగబోయింది. ఒక తరం అంతరించిపోయింది. పీడిత జన హృదయాల్లో నుంచి ఉద్భవించిన నిలువెత్తు చైతన్యం. ప్రజాభిమానమే ఊపిరిగా శ్వాసించి, ధ్యాసించి అమరుడైన అన్న ఎన్టీఆర్ కు శత వసంతాల నీరాజనం. ఎన్టీఆర్ కాలాన్ని ప్రత్యేక యుగంగా , ఆయనొక యుగపురుషుడిగా తెలుగుసమాజం భావిస్తోంది. అందుకే ఆయన జీవితం అనేక యుగాల వారికి ఆదర్శమన్నారు.

**మైనేని రాంప్రసాద్ మాట్లాడుతూ..** ఎన్టీఆర్ ది మరణం లేని జననం, మరణించి జీవిస్తున్నారు. చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే ఎన్టీఆర్ కు నిజమైన నివాళి అని అన్నారు.

**సుబ్బరాయుడు జక్కంపూడి మాట్లాడుతూ..** పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరిలో సంతోషాన్ని నింపిందన్నారు.

**ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలి :** రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం ద్వారా పేదవారికి అండగా నిలిచిన ఎన్టీఆర్ చరిత్ర అందరికీ మార్గదర్శకం. సినీ రంగంలో రారాజుగా వెలుగొందారు. జనం గుండెల్లో కొలువైన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని కోరుతూ ఈ వేదిక ద్వారా తీర్మానించడమైంది.

ఈ కార్యక్రమంలో జానకిరామ భోగినేని, ప్రసాద్ గనపనేని, శ్రీనాథ్ రావుల, శివ నెల్లూరి, భాను మాగులూరి, కిషోర్ కంచర్ల, ఆంధ్రాబ్యాంక్ రామ్మోహన్ రావు, ఆకర్ష్ వలివేటి, శ్రీనాథ్ కాండ్రు, శ్రీనివాస్ పైడి, రాంబాబు యలమంచిలి, సుధీర్ నిమ్మగడ్డ, హేమంత్ కాలే, వేణు గోరంట్ల, సుందర్ క్రోసూరి, సీతారాం గంది తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కేక్ ను కట్ చేశారు. ప్రముఖ గాయని కల్యాణి ద్విభాష్యం అన్నమయ్య కీర్తనలను ఆలపించారు.

# అమెరికాలో లూయిస్ విల్లే మహానగరంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు





ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డాక్టర్ శ్రీనివాస్ మంచి కలపూడి అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు అమెరికాలోని లూయిస్ విల్లే మహానగరంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి డాక్టర్ శ్రీనివాస్ మంచి కలపూడి అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా మంచికలపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలుగుజాతి చరిత్ర సుసంపన్నం చేసిన మహనీయుడు ఎన్టీఆర్. ఆయన శతజయంతి ఉత్సవాలు అన్ని దేశాల్లో నిర్వహించడం తెలుగువారికి గర్వకారణం. ఐదు దశాబ్దాలు సినీ, రాజకీయ, సామాజిక రంగాల్లో తెలుగు వారి ఆశలను, ఆశయాలను ఎన్టీఆర్ బాగా ప్రాభావితం చేశారు. జనం గుండెల్లో దేవుడిలా కొలువై ఉన్నారన్నారు. ఇంతటి విశిష్ట లక్షణాలు కలిగిన ఒక మహా పురుషుడిని కోల్పోవడం దేశానికే తీరని లోటు. ఎన్టీఆర్ కు శతవసంతాల నీరాజనం పలుకుతూ భారతరత్న ఇవ్వాలని యావత్ తెలుగుజాతి కోరుకుంటోందన్నారు. రావు కన్నెగంటి మాట్లాడుతూ... తెలుగువారికి, తెలుగుభాషకు గుర్తింపు, గౌరవం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజాభిమానమే ఊపిరిగా శ్వాసించి, ధ్యాసించి అమరుడయ్యారు. ఎన్టీఆర్ కాలాన్ని ప్రత్యేక యుగంగా, ఆయనొక యుగపురుషుడిగా తెలుగు సమాజం భావిస్తోంది. అందుకే ఆయన జీవితం అనేక యుగాల వారికి ఆదర్శం. ఆయనది మరణం లేని జననం, మరణించి జీవిస్తున్నారని అన్నారు. మహేంద్ర సుంకర, నరేష్ బొప్పన, వేణు సజ్జనేని తదితరులు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి.

# మహిళలకు అందలం - నిరుద్యోగులకు వరం

## చంద్రన్న మినీ మ్యానిఫెస్టో




మహానాడుతో టీడీపీ క్యాడర్ నూతనోత్సాహంతో ఉరకలేస్తుంది. రెండు రోజుల పాటు వైభవంగా సాగిన పుసుపు పండుగ కార్యకర్తలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సామాన్య ప్రజలకు సరికొత్త ఆశల్ని రేపింది. ఆద్యాంతం ఉత్సహంగా సాగిన ఈ మహానాడులో టీడీపీ తీసుకువచ్చిన మిని మేనిఫెస్టో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కొత్త చర్చకు తెరలేపింది.

**మహిళకు మణిహారం..** జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందడం లేదు. గత టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మహిళల కోసం తీసుకువచ్చిన పథకాలన్నింటికీ పేరు మార్చి అమ్మఒడి పేరుతో తల్లులకు డబ్బులు అందిస్తుంది. అయితే తాజాగా టీడీపీ ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ హామీలు మహిళల్లో కొత్త ఆశల్నీ పుట్టిస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా ప్రతీ మహిళకు రూ.1500 నగదు జమ. తల్లికి వందనం పేరుతో సంవత్సరానికి రూ.15,000 అందించనుంది. అలానే ఉచిత బస్సు సౌకర్యం. 3 గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి హామీలతో టీడీపీ మహిళలకు మరోసారి సంక్షేమ పథకాలను అందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది చంద్రబాబు ప్రకటనను స్వాగతిస్తున్నారు.

**బీసీలకు అండగా..** జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలపై దాడులు పెరిగాయి. 26 మంది బీసీ సోదరులు హత్యకు గురైనారు. సుమారు 650 మంది బీసీలపై అక్రమ కేసులను ఈ ప్రభుత్వం బనాయించింది. తెలుగుదేశంపార్టీకి మొదటి నుంచి అండగా ఉన్న బీసీలను అణచివేయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని సాటి బీసీ సోదరులు చంద్రబాబు నాయుడు సభల్లో వాపోయారు. దీంతో బీసీలకు అండగా టీడీపీ తాజాగా తమ మేనిఫెస్టోలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. బీసీ చట్టం ద్వారా వారికి రక్షణ కల్పించేందుకు తమ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టి భరోసాను కల్పించింది. బీసీలవైపునే అనే విషయాన్ని మరోమారు టీడీపీ రుజువు చేసింది.

**యువగళం.. భవితకు బంగారు బాట..** ఏదైనా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే దానికి యువత పాత్ర చాలా కీలకం. కానీ రాష్ట్రంలో యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగం పెరిగిపోయింది. ఇందుకోసం యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ. 3 వేలు ఇవ్వనుంది. దీనితో పాటు 20 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తామని చంద్రబాబు మాటఇచ్చారు. ఈ హామీలు పక్కన పెడితే విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబుని మించిన వారు ఎవరు ఉండరు అనేది తెలుగు జనమెరిగిన సత్యం. భారీ సంఖ్యలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడం అలానే రాష్ట్రానికి దారి చూపే ధీనబాంధుడిగా చంద్రబాబు మిగిలిపోనున్నారు.

**అన్నదాతకు తోడుగా..** దేశంలోని అన్నదాతను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దీంతో రాష్ట్రంలో సగటు రైతు కుటుంబం అప్పుల ఊబిలో చిక్కుకుపోయింది. అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని జగన్ మోహన్ రెడ్డి అప్పులపాలు చేశారు. రైతులకు భరోసాను కల్పించేందుకు ఏడాదికి రూ.20000 ఆర్థికసాయం అందించేందుకు 'అన్నదాత' కార్యక్రమం తీసుకువస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు.

**ఇంటింటికి తాగనీరు... తీరనున్న వెతలు..** వైసీపీ ప్రభుత్వం హయాంలో త్రాగునీరు సరఫరా పూర్తిగా నిలిచి పోయింది. దీంతో వేసవి కాలం వస్తే చాలు ఈ నాలుగేళ్లలో ప్రజలు త్రాగునీరు నీటీకోసం అల్లాడిపోయేవారు. చాలా గ్రామాల్లో త్రాగునీటిని సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని చెప్పవచ్చు. ఈ తాగునీటి వెతలు తీర్చేందుకు టీడీపీ తన మేనిఫెస్టోలో ఇంటింటికీ నీటి కొళాయిని తీసుకువచ్చింది. రాష్ట్రంలో ప్రజలకు మంచినీటి తిప్పలను తప్పించేందుకు టీడీపీ తీసుకువచ్చిన ఈ నిర్ణయాన్ని సామాన్య ప్రజలు స్వాగతిస్తున్నారు.

**పూర్ టు రిచ్..** సంపదను సృష్టించడంలో చంద్రబాబుది ప్రత్రేకమైన శైలి. ఆయన హయాంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందింది. దీనిని కొనసాగించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా తేలిపోయింది. దీంతో రాష్ట్రంలో ఉన్న పేదలు నిరుపేదలుగా మారిపోతున్నారు. ధనికులకు దోచి పెట్టడం కోసమే పరిపాలన అన్నట్లు జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతోంది. దీటిని రూపుమాపేందుకు పూర్ టు రిచ్ అనే నినాదంతో టీడీపీ అధినేత మేనిఫెస్టోను తీసుకువచ్చారు.

# పేదలందరికీ పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో ఇళ్లు నిర్మించి ఇస్తాం : ఆశాబాల





టీడీపీ అధికారంలోకి వస్తూనే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గంలోని పేదలదరికీ పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన 20 వేలు ఇళ్లు నిర్మించి ఇస్తారని రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆశాబాల అన్నారు. మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మంగళగిరి పట్టలోని గండాలయపేటలో తెలుగు మహిళ - మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మహిళలతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల గండాలయపేట నివాసితులు రాజధానిలో సెంటుభూమి స్థలాలొద్దని. తాము ఉన్న చోటే నివాసాలకు పట్టాలివ్వాలని నిరసన తెలిపిన సందర్భంగా వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆశాబాల మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తూనే నారా లోకేష్ గండాలయపేట నివాసితులకు వారు ఉన్న చోటనే పట్టాలిస్తారని హామీ ఇచ్చారు. ఇళ్లు లేని వారికి మౌలిక సదుపాయాలతో కూడిన ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1500, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15 వేలు, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళ నిరుద్యోగులకు యువగళం నిధి కింద నెలకు రూ 3000 వంటి పథకాలు మహిళా లోకానికి ఎంతో మేలు చేస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి. రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య. నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి. పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి. నియోజకవర్గ అంగన్వాడీ సెల్ అధ్యక్షురాలు గడ్డం లక్ష్మీ సామ్రాజ్యం,కోనేరు దుర్గా చౌదరి. మోదుకూరి సుజాత. జగన్నాథం తులసి. జగన్నాదం లలిత,రాయల్ పద్మ, సున్నాల సత్యవతి, కొనకాల వెంకట దుర్గా తదితరులు ఉన్నారు.





## లండన్‌లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మినీ మహానాడు వేడుకలు

ఎన్ఆర్ఐ టిడిపి యూకే టీమ్ సహకారంతో టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో లండన్ నగరంలో అన్నగారి శతజయంతి వేడుకలు, టీడీపీ మినీ మహానాడు వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన.పంజాబి డోలే నృత్యాలు, బాణా సంచా వేడుకలు, శత జయంతికి సూచికగా 100 ఎన్ఆర్ఐ ఆకారంలో అభిమానులు చేసిన మానవహారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాగే యూకేలో సిటీ వైడ్ తెలుగు యువత అనౌన్స్ చేసి తెలుగు యువత క్యాలెండర్ విడుదల చేసారు.

# జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన చంద్రబాబు



మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మా నాయకుడు చంద్రబాబు నాయుడు మీలా ప్రజలకు అన్యాయం చేయలేదు. జీవితాన్ని జనం కోసం అంకితం చేసి శక్తికి మించి పనిచేశారు. మళ్లీ చేయడానికి సిద్ధంగా ఉన్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మహిళలు, రైతులు, యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మహానాడులో మేనిఫెస్టో ప్రకటించారు. ఆ రోజు నుంచి వైసీపీ నాయకులు, సీఎం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. మంత్రులైతే తమ హోదాను కూడా మరిచిపోయి బరితెగించి మాట్లాడారు. ఇరిగేషన్ మంత్రి అంబటి మాటలైతే మరీ సంస్కార హీనంగా ఉన్నాయి. జగన్ రెడ్డి 98.7 శాతం హామీలు అమలు చేశారని. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని వైసీపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. చంద్రబాబు నాయుడు మీలా ఎవరికి అన్యాయం చేయలేదు. దుర్మార్గంగా పన్నులు భారం మోపలేదు...అవినీతి, దురాశతో ప్రజల సొత్తును దోచుకోలేదు. జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచిన చరిత్ర ఆయనది. 98.7 శాతం హామీల అమలు సంగతి దేవుడెరుగు..జగనన్న ఇవ్వని హామీలు కూడా అనేకం అమలు చేశారు. 1. నాలుగేళ్ల పాలనలో 8 సార్లు విద్యుత్ సార్లు పెంచాడు..ఇది మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ కాదు కదా.

2. ప్రజలు కోరకుండానే పేదలు తిరిగే బస్సు ఛార్జీలను భారీగా పెంచి శెభాష్ అనిపించుకున్న ఘనత కూడా జగనన్నదే.

3. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా స్టేట్ పన్నులను ఎడాపెడా వేసి పెట్రోలు, డీజిల్ ధరలను భారీగా పెంచారు. పొరుగు రాష్ట్రం కర్ణాటకతో పోలిస్తే లీటర్ డీజిల్ కు రూ.12 ఎక్కువగా గుంజడాన్ని కూడా హామీ ఇవ్వకుండా అమలు చేస్తున్నారు కదా. 4. ఏట్లో ఉచితంగా దొరికే ఇసుకకు ధర నిర్ణయించి వేల కోట్లు దోచుకుంటామని మీ మేనిఫెస్టోలో ఉందా.

5. సంపూర్ణ మద్యపాన నిషేధమని సొంత బ్రాండ్ల చీప్ లిక్కర్ ను అధిక ధరలకు అమాయకులకు పోస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడటం కూడా జగనన్న ఘనతల్లో ఒకటి.

6. మాట ఇవ్వకుండానే అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్ ను అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చేశారు. అప్పును రూ.10 లక్షల కోట్లకు, పెండింగ్ బిల్లులను రూ.2 లక్షల కోట్లకు చేర్చడంలో జగనన్న కృషి ఎనలేనిది.

7. పీఎం నరేంద్రమోదీ నిరంతరం డిజిటల్ ఇండియా అంటూ గొప్పగా చెబుతుంటారు. ఇక్కడ మా జగనన్న మాత్రం శాండ్, వైన్, మైన్ వ్యవహారాల్లో ఓన్లీ క్యాష్ అంటూ కంటైనర్లలో నోట్ల కట్టలు తరలిస్తున్నారు.

8. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెచ్చేసిన జగనన్న పేరును రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిందే.

9. ఇచ్చిన మాట ప్రకారం వారం రోజుల్లోనే సీపీఎస్ రద్దు చేసి పడేసిన జగనన్నను ప్రభుత్వ ఉద్యోగులు జీవితంలో మరిచిపోరేమో

10. ఏటా జనవరిలో జాబ్ కేలండర్ విడుదల చేసి లక్షల ఉద్యోగాలు భర్తీ ఏపీలో నిరుద్యోగ సమస్యను పత్తా లేకుండా చేసిన నాయకుడు జగనన్న. 98.7 శాతం హామీలు నెరవేర్చామని డబ్బాలు కొట్టుకుంటున్న వైసీపీ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ 10 ముఖ్యాంశాలతో పాటు మీరు ఇలా ప్రజలను వంచించిన అన్ని అంశాలను వివరించండి. జగన్ రెడ్డి కేబినెట్ లో చేతకాని మంత్రులు తయారై ప్రజలకు కష్టనష్టాలకు గురిచేస్తుండటం దురదృష్టకరం..వారి భాష చూస్తుంటే మంత్రులా, ప్లాట్ ఫారం సరుకో అర్థం కావడం లేదు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించరు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పుడిస్తారో తెలియదు..చివరకు ఉద్యోగులు ఆత్మహత్యాయత్నం చేసుకునే పరిస్థితులు తెచ్చారు.

దేశమంతా డిజిటల్ ట్రాన్సాక్షన్స్ చెల్లుతాయోమో కానీ మా జగనన్న ఫ్యామిలీ చేసే వ్యాపారాల్లో మాత్రం కుదరవు..కేవలం క్యాష్ ను మాత్రమే అంగీకరిస్తాం

జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల్లో అమలవుతున్న అనేక వ్యవసాయ పథకాలు ఏపీలో కనిపించవు. తలసరి రైతు అప్పును రూ.2.45 లక్షలకు చేర్చారు. రైతు ఆత్మహత్యల్లో జనాభా ప్రాతిపదికన ఏపీని అగ్రస్థానంలో నిలిపారు. ప్రజలకు ఇచ్చింది పావలా అయితే వారిపై పెట్టిన భారం ఒకటిన్నర రూపాయ్. జగనన్న దెబ్బకు పోలీసులు కూడా అబ్బా అనే పరిస్థితి వచ్చింది.మీ కోసం జరిగిన కోడికత్తి డ్రామాలో అమాయకుడైన శ్రీను నాలుగేళ్లుగా జైలులో మగ్గిపోతున్నాడు..ఈ ఘటనలో కుట్రకోణం లేదని ఎన్ఐఏ తేల్చినా ఆ యువకుడికి విముక్తి లేదు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేసి ఇంటికి పార్శిల్ పంపిన వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు మాత్రం నాలుగు నెలల్లో బెయిల్ ఇప్పించడమే గాక ఊరేగింపులు, ర్యాలీలు. గొడ్డలి పోటు కేసులోనూ నిందితుల తరపున మీ కృషి అమోఘం. ఇవన్నీ మీ నాలుగేళ్ల పాలనలో సాధించిన ఘనతలు జగన్ రెడ్డీ. మొత్తంగా నాలుగేళ్ల పాలనలో విధ్వంసం, అరాచకాలు, అక్రమ కేసులు, కక్షసాధింపులు, దోపిడీ, హత్యలతో ఆంధ్రప్రదేశ్ ను అయోమయంలోకి నెట్టేశారు. ఆంధ్రప్రదేశ్ వాసులమని చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడే పరిస్థితి తెచ్చారు.

# ప్రజా సేవ చేయడంలో విఫలమైన జగన్‌రెడ్డి



టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజా సేవ చేయుటంలో విఫలమైనా తన అధికారాన్ని, అవినీతి సొమ్మును వినియోగించి బాబాయి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న తన తమ్ముడు ఎంపీ అవినాష్ రెడ్డిని కాపాడటంలో సక్సెస్ అయినట్టు కన్పిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. బుధవారం నాడు టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... సీఎ జగన్ ఎన్ని సార్లు ఢిల్లీ వెళ్లినా ప్రత్యేక హోదా, పోలవరం, రైల్వేజోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ గురించి ఏనాడు ప్రస్తావించలేదు. కానీ సొంత బాబాయి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న తన తమ్ముడు అవినాష్ రెడ్డిని కాపాడుకోవటంలో సఫలీకృతుడయ్యారు. అధికార బలం, అవినీతి సొమ్ము ఉన్న పెద్దలకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయంగా ఉన్న నేపథ్యంలో ఐపీసీ 302 (హత్యకేసు) కూడా బెయిలబుల్ గా చేయాలి. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ జడ్జిమెంట్ లో కొన్ని అప్రస్తుతాలు ప్రస్ఫుటంగా ఉన్నవి కనుక సుప్రీం కోర్టు వెంటనే జడ్జిమెంట్ ను సమీక్షించాలి. పార్లమెంట్ కూడా కనీసం ఆంధ్రప్రదేశ్ లో జగన్ సీఎంగా ఉన్నంత వరకు ఐపిసి 302 (హత్యకేసు)ను బెయిలిచ్చే కేసుగా 41 నోటీసుతో సరిపెట్టేలా చట్ట సవరణ చేయాలి. వివేకా హత్య కేసులో బెయిల్ వచ్చినంత మాత్రాన అవినాష్ రెడ్డి నిర్దోషి కాదు, విచారణ అనంతరం కోర్టు నిర్ణయించాలి. వివేకా హత్య కేసులో సీబీఐ అనేక తప్పటడుగులు వేసింది. అవినాష్ రెడ్డిపై సాక్ష్యాలున్నాయి, అరెస్ట్ చేస్తామని పదే పదే కోర్టులకు విన్నవించి అవినాష్ రెడ్డి బెయిల్ తెచ్చుకునే వరకు సహకరించింది. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి పట్ల సీబీఐ వ్యవహరించిన తీరు సామాన్యులకు కూడా వర్తిస్తుందా? సీబీఐ ఎలా దర్యాప్తు చేయాలో ముద్దాయిలే నిర్దేశించటం శోచనీయం, వారి అధికార మదానికి నిదర్శనం. ఈ కేసులో సీబీఐ క్రెడిబులిటీ కోల్పోయింది, సీబీఐ డైరక్టర్ ఈ కేసులో ఇప్పటివరకు జరిగిన దర్యాప్తును సమీక్షిం చాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

ప్రత్యేకం

చైతన్యరథం

# సిడ్నీలో ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు












రాజకీయాలు ప్రజాహితం కోసమే అని నినదించి సమాజాన్ని దేవాలయంగా భావించి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ప్రజాసేవకుడు అన్న శ్రీ నందమూరి. ఆయన శతవసంత జన్మదినోత్సవం సందర్భంగా ఆస్ట్రేలియాలో సిడ్నీ నగర తెలుగు ప్రజానీకం ఆ కారణజన్ముడి శతజయంతి వేడుకలు ఘనంగా జరుపుకుంది. తెలుగుదేశం ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కేవలం సిడ్నీ నుండే కాకుండా కాన్బెర్రా, న్యూ క్యాజిల్ నగరాల నుండి కూడా తెలుగువారు భారీగా తరలి వచ్చి ఆ పుణ్యపురుషుని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి సినీనటులు శివాజీ ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఆరుగంటలు ఏకధాటిగా జరిగిన ఈ వేడుకలలో అనేక మంది చిన్నారులు, పెద్దలు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆహూతులను ఆద్యంతం అలరించారు. వేడుకకి హాజరైనవారికి తెలుగింటి వంటకాలతో పసందైన విందు ఏర్పాట్లు చేసారు. ఎన్టీఆర్ జీవిత ముఖ్యఘట్టాలతో ఏర్పాటు చేసిన డిజిటల్ ఫోటో ప్రదర్శన, ఆయన నటవిశ్వరూపాన్ని ఆవిష్కరించిన చిత్ర సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎన్టీఆర్ కటౌట్లతో ఏర్పాటు చేసిన ఫోటోబూత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆస్ట్రేలియాలో వివిధ రంగాలలో విశేష సేవలు అందించే తెలుగువారిని గుర్తించి ఎన్టీఆర్ అవార్డులతో సత్కరించే తెలుగు దేశం ఆస్ట్రేలియా సంస్థ 2023 సంవత్సరానికి కార్డియో వాస్క్యులర్ వ్యాధి నివారణకు విశేష కృషి చేసిన ప్రముఖ కార్డియాలజిస్ట్ ప్రొఫెసర్ క్లారా చౌ మరియు పబ్లిక్ సర్వీసెస్, జ్యూడిషరీ రంగాలలో అందించిన సేవలకు గాను న్యూ సౌత్ వేల్స్ రాష్ట్ర జ్యూడిషరీ కమిషన్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ మురళి సాగి గార్లను ఎన్టీఆర్ అవార్డులతో సత్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక మెడికల్ క్యాంపులు నిర్వహించిన డాక్టర్ క్లారా చౌ తెలుగింటి కోడలు కూడా. ఈ సందర్భంగా డాక్టర్ క్లారా తనకు ఆంధ్రప్రదేశ్ తో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఎన్టీఆర్ పురస్కారాన్ని అందుకున్నందుకు సంతోషం వ్యక్తం చేసారు. ఎన్టీఆర్ అభిమానిని అయిన తాను నేడు ఎన్టీఆర్ అవార్డును అందునా ఆయన శతజయంతి సందర్భంగా అందుకోవటం తన అదృష్టమని శ్రీ మురళి సాగి పేర్కొన్నారు. ముఖ్య అతిథి శివాజీ మాట్లాడుతూ నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ చేసిన సేవలను, ముఖ్యమంత్రిగా చేపట్టిన సంస్కరణలను గుర్తు చేస్తూ ఎన్టీఆర్ లాంటి మహోన్నత మనిషి, నిస్వార్థ నాయకుడు యుగానికి ఒక్కరే ఉంటారని, ఆయన తెలుగు జాతికే గర్వకారణం అని కొనియాడారు.

ఆయన గురించి నేటి తరాలకు తెలియజేస్తూ వివిధ సామజిక కార్యక్రమాలను చేపడు తున్న తెలుగుదేశం ఆస్ట్రేలియా సంస్థను ప్రశంసించారు. తెలుగుదేశం ఆస్ట్రేలియా ప్రతినిధులు మాట్లాడుతూ ఆ మహానీయుడి జన్మదినం వేలమంది అభిమానుల సమక్షంలో జరుపుకోవటం గర్వంగా ఉందని, ఈ ప్రత్యేక సందర్భాన రక్తదానం చేసిన ఎన్టీఆర్ అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వేడుక సజావుగా సాగేందుకు సహకరించిన వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

# బహ్రెయిన్‌లో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

-- ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ హిరో నారా రోహిత్ --







బహ్రెయిన్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు అక్కడి ఎన్ఆర్ఐ టీడీపీ నేతలు ఘనంగా నిర్వహించారు. గత శుక్రవారం సాయంత్రం ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో సినీ హీరో నారా రోహిత్, గుమ్మడి గోపాల కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని సందడి చేశారు. జ్యోతి ప్రజ్వలనతో మొదలైన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బహ్రెయిన్ అధ్యక్షులు రఘునాథ్ బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతికి గర్వకారణమైన ఒక మహాపురుషుడు మరియు తర తరాలను తన్మయం చేయగల కారణజన్ముడు. చిరస్మరణీయుడు అని కొనియాడారు. ఏపీలో అరాచక పాలన సాగుతోందని. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్య అతిథులుగా పాల్గొన్న నారా రోహిత్, గుమ్మడి గోపాల కృష్ణలు వ్యాఖ్యానించారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పార్టీ గెలుపుకు ఎన్ఆర్ఐలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఆద్యంతం ఆట, పాటలతో సభికుల్ని ఉత్సాహపరిచిందన్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు శివ కుమార్, హరిబాబు, మురళీకృష్ణ, రాజశేఖర్, గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఈ ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో ప్రవాసాంధ్రులు భారీగా పాల్గొన్నారు.





విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.గణబాబు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్









చైతన్యరథం

https://www.telugudesam.org/



మహిళలు చంద్రబాబుకు మద్దతు పలికి, మహిళలందరూ ఏకతాటిపై వచ్చి, జగన్ రెడ్డి రాక్షస పాలనను అంతంమొందించడానికి పనిచేయాలి

- ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి

## విశాఖ ఎయిర్ పోర్ట్‌లో చంద్రబాబును కలిసిన కోళ్ల లలిత కుమారి



విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ కు మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిపక్ష నాయకులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవనీయులు చంద్రబాబుని శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు గణబాబు కుమారుని వివాహానికి, యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్, ప్రగాఢ నాగేశ్వర రావు స్వగృహానికి, విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు, బొట్ట వెంకట రమణ కుమార్తె వివాహానికి విచ్చేయుచున్నారని ఆమె తెలియజేశారు.

## సైకో పోయి సైకిల్ వస్తేనే రాష్ట్ర ప్రగతి: కోండ్రు



రాజాం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి క్షీరాభిషేకం చేసిన మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్, అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైసీపీ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో కోండ్రు ధ్వజమెత్తారు.జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫేస్టోతో రాష్ట్రంలో మహిళలు, బీసీలు చాలా సంతృప్తి వ్యక్తం చేశారన్నారు, తేదేపా మానిఫెస్టోతో వైసీపీ పార్టీకి వెన్నులో వణుకు పుట్టిందని అన్నారు. చంద్రబాబు శ్రీకారం చుట్టి మానిఫెస్టోతయారు చెయ్యడం గర్వించదగ్గ విషయం అన్నారు. చంద్రబాబు మానిఫెస్టో చూసి ఓర్వలేక వైసీపీ నేతలు చౌకబారు విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పులు చేసి సంక్షేమం అమలు చేయడం కాదు సంపద సృష్టించి సంక్షేమాన్ని అమలు చేస్తామని ప్రకటించి పేదల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధిని చాటుకుని బీసీలను ఆదుకుని, అండగా నిలిచి, అభ్యున్నతి వైపు అడుగులు వేయించే శక్తి చంద్రబాబుదే అని అన్నారు.

## స్పీకర్ వ్యాఖ్యలపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలి

### టీఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ డిమాండ్



మహానాడు వేదికగా టీడీపీ అధినేత చంద్రబాబు విడుదల చేసిన టీడీపీ మొదటి విడత మేనిఫెస్టో చూసి వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, ఇది జస్ట్ ట్రైలర్ మాత్రమేనని మలివిడత మేనిఫెస్టో చూస్తే వైసీపీ నాయకులు ఏమైపోతారోనని టీఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పరుచూరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఇప్పటి కే వైసీపీ నాయకులకు రాత్రిళ్లు నిద్ర పట్టడం లేదన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ చంద్రబాబుకు బ్లాక్ క్యాట్ కమాండోలు ఎందుకు అని ప్రశ్నించడం దుర్మార్గమన్నారు. 'బ్లాక్ కమాండోలను తీసేస్తే చంద్రబాబు ఫినిష్, వారున్నారనే ధైర్యంతో రెచ్చిపోతున్నాడు. ఎవరిని ఉద్ధరించేందుకు బ్లాక్ కమాండోలు? నేను కేంద్ర ప్రభుత్వానికి స్పీకర్‌గా అప్పీల్ చేస్తున్నా ఏ అర్హతతో చంద్రబాబుకి జడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించారంటూ' స్పీకర్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ప్రసాద్ ఖండించారు. స్పీకర్ వ్యాఖ్యల వెనుక కుట్ర కోణం దాగుందని స్పీకర్ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుని, విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోతో వైసీపీకి వణుకు: సాయి కల్యాణి



టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహానాడు సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోను అభినందిస్తూ బాపులపాడు మండల టీడీపీ అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సాయి కల్యాణి స్పందిస్తూ, ఆది నుంచి కూడా తెలుగుదేశం పార్టీ మహిళలకు అండగా నిలుస్తోంది, ఈ క్రమంలోనే టీడీపీ అధినేత చంద్రబాబు మ్యానిఫెస్టోతో మహాశక్తి, 'తల్లికి వందనం', "దీపం" పథకం, మహిళలకు "ఉచిత బస్సు ప్రయాణం" పథకం ద్వారా స్థానిక బస్సుల్లో మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణ సౌకర్యం కలిగిస్తుందని మ్యానిఫెస్టోలో పేర్కొనడంతో మహిళలు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని సాయి కల్యాణి తెలిపారు.

## టీడీపీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేయడం శుభసూచికం




రాజమహేంద్రవరం మహానాడు వేదికగా రాష్ట్రంలోని మహిళలకు భద్రతా, భరోసా కల్పించే విధంగా జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మొదటి విడత మేనిఫెస్టో పట్ల మహిళా లోకం నుంచి అపూర్వమైన స్పందన లభిస్తోందని రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర వ్యాఖ్యానించారు. మహాశక్తి పేరుతో మహిళల కోసం ప్రత్యేక పథకాలు అందించడాన్ని హర్షిస్తూ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ సుచిత్ర మాట్లాడుతూ తల్లికి వందనం పథకం, దీపం పథకం ప్రకటించడం రాష్ట్రంలోని మహిళలకు భరోసా కల్పించినట్లైయిందన్నారు. సైకో పోవాలి- సైకిల్ రావాలి అనే నినాదంతో రాష్ట్రంలోని మహిళలు చంద్రబాబుకు మద్దతు పలకాలని, మహిళలందరూ ఏకతాటిపై వచ్చి జగన్ రెడ్డి రాక్షస పాలనను అంతంమొందించడానికి పనిచేయాలన్నారు.

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును కలిసిన రెడ్యం కుటుంబం



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పిలుపుమేరకు జమ్మలమడుగు నియోజకవర్గంలోని దేవగుడి సమీపంలోని యువగళం విడిది కేంద్రంలో టిడిపి ఆవిర్భావ రాష్ట్ర సీనియర్ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ ఛైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రెడ్యం లక్ష్మీ ప్రసన్న కుటుంబ సభ్యులు తదితరులు లోకేషను సాయంత్రం కలిసి. రెడ్యంతో ప్రత్యేకంగా లోకేష్ చర్చించారు. మీరు గతంలో లాగే జిల్లాలో చురుగ్గా పార్టీ కోసం పని చేయాలని, మీ కుటుంబానికి తాను టిడిపి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మీ సూచనలు సలహాలు పాటించి అహర్నిశలు పార్టీ కోసం కృషి చేస్తానని, ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని నిలబడ్డామని తమరి పై సంపూర్ణ నమ్మకం ఉందని తిరిగి గతంలో లాగే పని చేస్తానని రెడ్యం లోకేషకు స్పష్టం చేశారు.

## మంత్రి గుడివాడ అమర్నాథ్ కాపులను నమ్మించి మోసం చేశారు: పీలా



జివిఎంసి 84వ వార్డు కేవన్ఆర్ పేటలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వైకాపా పార్టీ కార్యాలయాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ జివిఎంసి జోనల్ కమిషనర్‌కి వినతి పత్రాన్ని అందజేశారు.



మే 27,28వ తేదీలలో రాజమండ్రిలో జరిగిన మహానాడు వేదికగా చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లో స్త్రీలకు పెద్దపీఠం వెయ్యడం హర్షనీయం. ఈ సందర్భంగా తెనాలి తెలుగు మహిళ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.



కొయ్యలగూడెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు మానిఫెస్టోలో మహాశక్తి పేరిట మహిళలకు ఇచ్చిన వరాలకు సంతోషం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా మండల మహిళలు ఆధ్వర్యంలో మండల పట్టణం అధ్యక్షతన నిర్వహించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



సీబీఐకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సుప్రీంకోర్టుకు వెళ్లి అవినాష్ బెయిల్‌ను రద్దు చేసి. ఇప్పటికైనా తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

– సప్తగిరి ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి

# భీమవరంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

భీమవరం నియోజవర్గం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక పట్టణ ప్రకాశంచౌక్ సెంటర్లో టిడిపి నాయకులు పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పార్టీ అధ్యక్షురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ అధినేత చంద్రబాబు మహానాడులో ప్రకటించిన మేనీపేస్ట్ సంక్షేమ పథకాల ప్రవేశపెట్టినందుకు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహిస్తున్నామని చంద్రబాబు పథకాలు అధికార పార్టీలో గుబులు పుట్టిందని పథకాల ప్రచారాన్ని తప్పుదోవ పట్టించేందుకు పవన్ కళ్యాణ్ ఏ.బి.ఎన్ రాధాకృష్ణ ఈనాడు రామోజీరావు లోకేష్ చంద్రబాబులపై అసత్య ప్రచారాలతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ మహానాడు వేదికగా చంద్రబాబు మహిళలకు దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏట మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగాను ఆడబిడ్డనిధి కింద నెలకి 1500



రూపాయల సహాయాన్ని ప్రకటించి చదువుకునే పిల్లలకు సంవత్సరానికి 15 వేల రూపాయలు తల్లికివందనం పథకం పేరుతో ఇవ్వనున్నారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని ఇవ్వడం హర్షనియమని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు యువగళం పేరుతో నిరుద్యోగ భృతి నెలకు 3 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుగా మేనిఫెస్టోలో పొందుపరిచినందుకు యువత తెలుగుదేశంపార్టీకి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.



ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయం విజయవాడ నందు స్త్రీలకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తామని మేనిఫెస్టోలో పెట్టిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబుకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసిన జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కాకు మల్లికార్జున యాదవ్ తదితరులు నాయకులు, కార్యకర్తలు తదితరులు

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# మంగళగిరి చేనేత కార్మికుల జీవితాల్లో నవశకం

## – నారా లోకేష్ సహకారంతో ఆధునాతన రాట్నం –



మంగళగిరి చేనేత కార్మికుల జీవితాల్లో నవశకం ప్రారంభం అయింది. అయిదు శతాబ్దాల చరిత్ర కలిగిన మంగళగిరి చేనేత రంగం ఇప్పుడు ఆధునాతన రాట్నం వాడకాన్ని ప్రారంభించి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఫలితంగా చేనేత కార్మికులకు శ్రమ సగానికి సగం తగ్గటంతో పాటు రెట్టింపు ఆదాయం పొందే అవకాశం లభించింది. ఇందుకు సామాజిక బాధ్యతతో పలు స్వచ్ఛంద సంస్థలు పలువురు దాతృత్వం ఉన్న వ్యక్తులతో పాటు చేనేత.వర్గానికే చెందిన ముందుచూపు ఉన్న కొందరు నాయకులు పూనుకోవడంతో మంగళగిరి చేనేత కార్మికులు ఆధునాతన రాట్నాలను వాడే అవకాశం లభించింది. ఈ ఆధునాతన రాట్నం వలన కలిగే ప్రయోజనాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడా స్వచ్ఛందంగా సహకారం అందించేందుకు ముందుకు రావడంతో ఇకపై మంగళగిరి చేనేత కార్మికులందరూ వీటినే వినియోగించే స్తోమత లభించింది. వివరాల్లోకి వెళితే

మంగళగిరి చేనేత రంగానికి సుమారుగా అయిదు శతాబ్దాల ప్రాచీనమైన ఘన చరిత్ర ఉంది. చేనేత వస్త్రాలను నేయుటమే (తయారీ) కుటుంబ పోషణకు వృత్తిగా ఇక్కడి పద్మశాలి కుటుంబాలు ఎంచుకున్నారు. పిల్లలు మొదలు మహిళలు, వృద్ధులతో పాటు కుటుంబ సభ్యులంతా రాట్నం లేదా మగ్గంతో కలిసి జీవించటం వీరి నిత్య దైనందిన జీవనంలో భాగమైంది. గతంలో 15,000 మగ్గాలు అంటే దాదాపు 40,000వేల మంది చేనేత రంగంపై ఆధారపడి జీవించేవారు. ఇప్పుడు ఆ మాగ్గాలసంఖ్య దాదాపు 2400కు పడిపోయింది. నేడు ఈ వృత్తి కార్మికులకు కడుపునింపని కళగా మారింది. పైగా శతాబ్దాల క్రితం నాటి పద్ధతులు మగ్గాలు వాడటానికి అలవాటు పడటంతో చేనేత కార్మికులు ఎంతో శ్రమతో కష్టాలు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర చేనేత సంఘం నాయకుడు గుత్తికొండ ధనుంజయరావుతో పాటు మరికొందరు చేనేత కార్మికులు స్థానికంగా ఉన్న ఎన్ఆర్ఐలను కలిసి సహాయం కోరారు. దీంతో వారు తమకు తోచిన సాయం చేయడంతో పాటు చేనేత కార్మికుల కష్టాలను పలు స్వచ్ఛంద సంస్థల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన టాటా సంస్థ ఆధునాతన రాట్నం వాడకాన్ని సూచించింది. దీనివలన కార్మికులకు శ్రమ తగ్గడంతో పాటు ఆదాయం పెరిగే మార్గం లభించింది. ఈ ఆధునాతన రాట్నం సైకిల్ చైన్ సహాయంతో పని చేస్తుంది. గతంలో పాతకాలపు రాట్నం దారపు ఆధారంగా పని చేయాల్సి వచ్చేది. గతంలో రోజుకు 8 లడ్డీలు (దారపు పోగుల కండెలు) చుట్టగలిగేవారు. ఇప్పుడు సులభంగా 15 లడ్డీలు చుట్టగలుగుతున్నారు. ముఖ్యంగా ఇంట్లోనే మహిళలు చేసే ఈ పని వలన వారి రోజూ వారి ఆదాయం రూ 80 నుంచి రూ 140 పెరిగింది. అదే విధంగా పాత పద్ధతి రాట్నంతో గతంలో భుజం నొప్పి అనిపించేదని మహిళా కార్మికురాలు తాటి వెంకట సుబ్బమ్మ చెప్పారు. ఇటీవలే నాలుగువేల రూపాయల ఖరీదైన సైకిల్ చైన్ సహాయంతో పని చేసే రాట్నాన్ని ఉచితంగా పొందిన మహిళా కార్మికురాలు జొన్నాదుల సామ్రాజ్యం సంతోషం వ్యక్తం చేశారు. తెలుగుదేశంపార్టీ చేనేత విభాగం రాష్ట్ర నాయకుడు గుత్తికొండ ధనుంజయరావు సాయంతో రాట్నం పొందినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ట్రస్ట్ వారు సూచించిన రాట్నంకు స్థానికంగా చిన్నపాటి మార్పులతో కార్మికులకు ఉపయోగపడేలా డిజైన్ చేసినట్లు తెలిపారు. మరోవైపు తాము ఈ రాట్నం పనితీరు ఉపయోగాన్ని అనేక మంది దృష్టికి తీసుకెళ్లామని కానీ వాటిలో నారా లోకేష గారు స్పందించి అవసరమైన కార్మికులందరికీ అందేలా చూస్తే తాను సాయం చేస్తానని ముందుకు వచ్చారని తెలిపారు. అవసరమైన కార్మికులు ముందుకు వచ్చి తమను సంప్రదిస్తే రాట్నాలు ఉచితంగా అందిస్తామని ధనుంజయరావు తెలిపారు. ఇందుకు ఎన్ఆర్ఐ కిలారు సునీల్ కూడా ప్రాథమికంగా ఒకడుగు ముందుకు వేసి తన వంతు సాయం చేసి ఆధునాతన రాట్నాలను చేనేత కార్మికులకు అందచేస్తానని హామీ ఇచ్చారు.

### మహిళా అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం



మహానాడులో ప్రకటించిన మానిఫెస్టోలో మహాశక్తి పేరిట మహిళలకు ఇచ్చిన వరాలకు సంతోషం వ్యక్తం చేస్తూ ఏలూరు జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల సునీత, ఉంగుటూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షు రాలు మరవట్ల రామతులశమ్మ, మండల మండల మహిళా అధ్యక్షురాలు కమ్మ పద్మ ఆధ్వర్యంలో భీమడోలు వెలంపేటలో చంద్రబాబు చిత్రపఠానికి పాలాభిషేకం చేశారు. మహిళా అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా 1500 రూపాయలుఇస్తాననడం. మహిళలకు జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం, మహిళలకు దీపం పథకం కిందసంవత్సరానికి 3 గాస్ బండ లు ఉచితం గా ఇవ్వడం వంటి నిర్ణయాలుపట్ల మహిళలంతా చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**తెనాలి పట్టణం 15వ వార్డులో 5వరోజు జనజాగృతి యాత్రలో భాగంగా ఇంటింటికి మన టిడిపి అనే కార్యక్రమంలో ఈ దుర్మార్గమైన ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో, వీరు చేస్తున్న అరాచకాలు మోసాలను ప్రజలకు తెలియజేసే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

అమరావతి
చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులు, అరెస్టులు, విభేదిస్తే కస్టడీలోనే హింస! దళితులపై దమనకాండ. మీడియాపై దౌర్జన్యాలు, కేసులు. రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచకం, అన్యాయం, అణిచివేతలకు దక్కిన గుర్తింపు ఇది! - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి





## బాధితులను ఆదుకోవాలని ఆర్డీవోకు చదలవాడ వినతి

అలవాల గ్రామంలో ఎస్సీ కాలనీలో గాలి వానతో గృహం ధ్వంసమై రోడ్డున పడిన బాధిత కుటుంబంతో కలిసి బుధవారం నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చదలవాడ అరవింద బాబు ఆటోలో ఆర్డీవో ఆఫీసుకువెళ్లారు. గాలివాన విధ్వంసంతో పేద కుటుంబం వసతిని కోల్పోయారని, ప్రభుత్వం బాధ్యత కుటుంబాన్ని ఆదుకోవాలని చదలవాడ డిమాండ్ చేశారు. అనంతరం నరసరావుపేట ఆర్డీవోను కలిసి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని వినతిపత్రాన్ని అందజేశారు.

## నవరత్నాలతో నవ మోసాలు



తాను అధికారంలోకి వస్తే పేదలకు నవరత్నాల పథకాలతో మేలు చేస్తానన్న జగన్ రెడ్డి... అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళుగా నవరత్నాల పేరిట నవ మోసాలకు పాల్పడ్డారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దు, ప్రత్యేకహెూదా, మద్యపాణ నిషేధం, 30 లక్షల ఇళ్ల నిర్మాణం, 45 ఏళ్లకే పెన్షన్, రూ.3000 పెన్షన్, జాబ్ క్యాలెండర్, సన్న బియ్యం, పేదలందరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇలా అనేక హామీలను తుంగలో తొక్కి ప్రజల్ని మోసం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పరిపాలనను ఎండగడుతూ మోహనకృష్ణ మంగళవారం గుంటూరులో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో అన్ని విధ్వంసాలు, అరాచకాలే తప్ప సాధించింది శూన్యం. భౌతికంగాను బెదిరింపులకు, దాడులకు, అక్రమ కేసుల, అస్తుల ధ్వంసానికి తెగబడుతూ... ప్రభుత్వ టెర్రరిజం నడిపించారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసకర పాలనకు నాంది పలికారు. నవ మోసాలకు పాల్పడుతున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయం.

## మహానాడు అలంకరణ అద్భుతం



తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరంలో చేపట్టిన నగర అలంకరణ ఏర్పాట్లు మహానాడుకే ప్రత్యేక ఆకర్షణ తీసుకొచ్చాయని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కితాబు ఇవ్వడం సంతోషంగా ఉందని గుంటూరు నగర టీడీపీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ వ్యాఖ్యానించారు. నగర అలంకరణ అద్భుతంగా తీర్చిదిద్దడంపై హర్షం వ్యక్తం చేసిన చంద్రబాబు... అలంకరణ కమిటీ సభ్యుడు దేగల ప్రభాకర్‌ను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు.

# తెదేపాతోనే మహిళాభ్యున్నతి



తెదేపాతోనే మహిళాభ్యున్నతి జరిగిందని జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ తెలియజేశారు. మహాశక్తి పేరుతో మహిళలకు పెద్దపీట వేస్తూ మ్యానిఫెస్టో ప్రకటించడానికి హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం అశోక్ నగర్‌లోని తూర్పు తెదేపా కార్యాలయం వద్ద మహిళా కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత టిడిపికే దక్కుతుందని, ఆ ఆలోచన మొదట ఎన్టీఆర్‌కే వచ్చిందని అన్నారు. తెదేపా ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటు, మహిళలకు భద్రత కల్పించడంతో ఎంతో మంది మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా వ్యాపారాలు చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలను అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. టిడిపి మేనిఫెస్టో మహిళల అభ్యున్నతికి తోడ్పడేలా ఉందని అన్నారు. మహిళలంతా ఎప్పుడు ఎన్నికలు వస్తాయా, ఈ సైకో ప్రభుత్వాన్ని ఎప్పుడు దించుదామా అనే కసితో ఉన్నారని, వైసీపీకి మహిళలే తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. కొలసాని నాగమణి, కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, చెన్నుపాటి కాంతిశ్రీ, చెన్నుపాటి ఉషారాణి, తదితర మహిళలు పాల్గొన్నారు.



టిడిపి మేనిఫెస్టోలో బీసీలకు రక్షణ చట్టం ప్రకటించిన సందర్భంగా సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో బుధవారం టిడిపి నేత చిన్నబోయిన రాఘవరావుయాదవ్ బీసీ సంఘాలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



బడుగు బలహీన వర్గాల ఎదుగుదలకు తోడ్పడలేలా టిడిపి మేనిఫెస్టో ఉందని హర్షం వ్యక్తం చేస్తే ఉద్దండరాయునిపాలెం దీక్షా శిబిరంలో బుధవారం టిడిపి నేత పులిచిన్న ఆధ్వర్యంలో మహిళలు, రైతులు, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.



టిడిపి మ్యానిఫెస్టోలో యువత కోసం "యువగళం" పేరుతో సముచితమైన స్థానాన్ని కల్పించినందుకు పిడుగురాళ్ల తెలుగు యువత ఆధ్వర్యంలో చంద్రబాబు, ఎన్టీఆర్, యరపతినేని శ్రీనివాసరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.



టిడిపి మేనిఫెస్టోలో బీసీలకు రక్షణచట్టం ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర నగరాల సాధికార కన్వీనర్ మరుపళ్ళి తిరుమలేష్ ఆధ్వర్యంలో బుధవారం పశ్చిమ నియోజకవర్గంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## విజయవాడ అభివృద్ధే నా ధ్యేయం : ఎంపీ కేశినేని





విజయవాడ అభివృద్ధే నా ధ్యేయమని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. మైలవరంలో ఎంపీ నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ " వేరువేరు పార్టీలకు చెందిన ఇద్దరు ప్రజా ప్రతినిధులు ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తే తప్పు ఏంటి..? నా నాయకుడు చంద్రబాబు గారు, వాళ్ళ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి. స్వాతంత్ర సమర యోధులు కుటుంబ నుంచి వచ్చిన వ్యక్తిని, విజయవాడ ప్రాంతంలో ప్రజలతో అనుబంధ ఉన్న కుటుంబం, వసంత నాగేశ్వరరావుతో ఎంతో కాలంగా పరిచయమున్న, పార్టీ విధానాలపై ఎప్పుడు రాజీ పడలేదు. పార్టీ మీద నా నిబద్ధతకు కొండపల్లి మున్సిపల్ ఎన్నికలే నిదర్శనం. నా ఎంపీ పదవిని ఏరోజు నా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకోలేదు. ప్రాంతీయ అభివృద్ధిని రాజకీయ కోణంలో చూపించే బదులు ఈ ప్రాంతంలో ఇంకా ఏం సమస్యలు ఉన్నాయో మీడియా సంస్థలు చూపించండి. ఎంపీగా 9సం" కాలంలో దేశంలో ఏ ఎంపీ అయినా ఇన్ని పనులు చేశారో చూపించాలి. 2019 ఎన్నికల్లో నేను పని చేస్తానని ప్రజలను నన్ను గెలిపించారు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నా బాధ్యత. మైలవరం రాజా గారి కోరినా మేరకు స్కూల్ అభివృద్ధికి నిధులు ఇచ్చాను, ఎమ్మెల్యే గారు అడగటంతో కమ్యూనిటీ హాలు కోసం ఎంపీ నిధులు కేటాయించాను. కొండపల్లి బొమ్మలు అంతర్జాతీయ ఖ్యాతి కోసం కేంద్రం ఎం.ఎస్.ఎం.ఈ ద్వారా రెండు కోట్ల రూపాయలు. నా ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలు ఇచ్చాను. విజయవాడ అభివృద్ధికి ఢిల్లీ స్థాయి నుంచి ఏదైనా సాధిస్తాను. సంకుచిత భావాలతో చూసే వ్యక్తులు చేసే వ్యాఖ్యలు నేను పట్టించుకోను." అని అన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సామాన్య ప్రజల, వెనుకబడిన వర్గాల వారిపై అక్రమ కేసులు బనాయించి మానసిక క్షోభకు గురిచేస్తున్న ఈ నియంత పాలనకు చమర గీతం పాడడానికి ప్రజలు సిద్ధంగావున్నారన్నారు.

– గొల్ల నరసింహయాదవ్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు

## మహానాడులో సభలో గాయపడ్డ మోషేను పరామర్శించిన నక్కా ఆనంద్‌బాబు



రాజమహేంద్రవరం మహానాడు బహిరంగ సభ వద్ద వర్షానికి ఈదురు గాలులకి గాయపడ్డ వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన కర్లపూడి మోషే (కుడి కాలు విరిగింది)కి గుంటూరులోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నా సందర్భంగా వారి ఇంటికి వెళ్ళి మోషేని పరామర్శించి ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు, ఇంటూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.

## గూడూరులో ఎన్టీఆర్, జ్యోతిరావు పూలే, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం




టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎలిక్షన్ మ్యానిఫెస్టోలో భాగముగా బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చెస్తామని ప్రకటించినందుకు కృతజ్ఞతగా గూడూరు పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు జ్యోతి రావు పూలే, నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు.

## విద్యుత్ కోతలు అరికట్టాలి



ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్ కోతలు అరికట్టాలని ప్రకాశం జిల్లా టిడిపి మైనార్టీ సెల్ సభ్యుడు షేక్ అత్తర్ హుస్సేన్ దాదా డిమాండ్ చేశారు. కంభం లో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఇటీవల గిద్దలూరు నియోజకవర్గంలో అ ప్రకటిత విద్యుత్ కోతలు పెరిగిపోయాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చిన్నపాటి ఈదురు గాలులు వర్షానికే కరెంటు పోతుందని ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గమనించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## మార్కాపురంలో మహానాడు మేనిఫెస్టోలో మహిళలు వరాలు జల్లు



మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహానాడులో మేనిఫెస్టోలో మహిళామూర్తులపై వరాల జల్లు కురిపించి పార్టీ అధినేత చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## మన్నవ మోహనకృష్ణకు టీడీపీ అధినేత చంద్రబాబు అభినందనలు



రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇది చారిత్ర అవసరమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. మహానాడు కార్యక్రమం విజయవంతం చేయడంతో పాటు తన బాధ్యతగా పార్టీకి రూ.25లక్షల విరాళం అందించిన మన్నవమోహనకృష్ణను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. పార్టీ అధికారం కోల్పోయినప్పటి నుంచి అన్ని విధాలుగా అండగా ఉంటూ నిస్వార్థంగా సేవలందిస్తున్న మన్నవ మోహనకృష్ణను చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. పార్టీ ఆశయాలను ప్రజల్లో బలంగా తీసుకువెళ్లాలని, 2024లో జరిగే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని, అందుకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం పని చేయాల్సిన అవసరం ఉందని అధినేత తనకు సూచించారని మోహనకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## జగన్ 4ఏళ్ళ పాలనలో నరకం అనుభవించిన ప్రజలు: గొల్ల



యమకింకరుడైన జగన్ 4ఏళ్ళ పాలనలో నరకం అనుభవించిన ప్రజల బాధలను తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకర్లతో పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహయాదవ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో నేరాలు ఘోరాలు తన సహచరలే చేస్తున్నారని అనుకొంటే చివరకు జగన్ దర్శకత్వంలో తన సొంతబాబాయ్ అయిన వివేకానందరెడ్డి హత్య తన తమ్ముడు అవినాష్ రెడ్డి తన కుటుంభ్యులతో కలసి కిరాయిమూకలతో అతికిరాతకంగా చంపించండం వంటి ఘోర అకృత్యాలు ఎంతదారుణం. అది గాక 4ఏళ్ళుగా హంతకులను అరెస్టు కానీకుండా డిల్లీ పెద్దల కాళ్ళ దగ్గర మోకరిల్లి రాష్ట్ర పరువును తీసిన ఈ ముఖ్యమంత్రి ఒక్కక్షణం కూడా పదవిలో ఉండకూడదని డిమాండ్ చేసారు. సామాన్య ప్రజలపై కూడా ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారిపై అక్రమ కేసులు బనాయించి మానసిక క్షోభకుగురిచేస్తున్న ఈ నియంత పాలనకు చమర గీతం పాడడానికి ప్రజలు సిద్ధంగావున్నారన్నారు.

## విద్యార్థుల వైద్యంపై బహిరంగా బులెటిన్ విడుదల చేయాలి: శ్రావణిశ్రీ



సింగనమల నియోజకవర్గంలోని అస్వస్థకు గురైన ఎస్.ఆర్.ఐ.టి. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బండారు శ్రావణిశ్రీ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా బండార శ్రావణశ్రీ మాట్లాడుతూ స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహా దారు సాంబశివా రెడ్డిల సొంత కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరగడం విద్యార్థుల వసతి గృహాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని. ఈ సంఘటన బట్టబయలు చేసిందన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం గురించి, జిల్లా అధికారులు, కళాశాల యాజమాన్యం బహిరంగ ప్రకటన చేయాలి. కళాశాలలోనికి పాత్రికేయులు, తల్లిదండ్రులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు అనుమతించక పోవడం తగదు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు హెల్త్ బులెటిన్ అధికారులు విడుదల చేయాలని శ్రావణిశ్రీ డిమాండ్ చేశారు.

## ఎస్.ఆర్.ఐ.టి. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి: ఫక్రుద్దీన్ వలి



సింగనమల నియోజకవర్గం లోని ఫుడ్ పాయిజన్ జరిగి అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి బాబా ఫక్రుద్దీన్ వలి ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వల్లి మాట్లాడుతూ జిల్లాలో ఆహార తనిఖీ అధికారులు బాధ్యతలు మరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తుందని తెలిపారు. బాధ్యతాయుతమైన ఆహార తనిఖీ అధికారులు స్పందించి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు వసతి గృహాల్లో తరచుగా తనిఖీలు చేసి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని వినతి చేశారు.





సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను ప్రకటించిన సందర్భంగా వివిధ గ్రామాలలో ఆయనను అభినందిస్తున్న టిడిపి నాయకులు

చైతన్యరథం

https://www.telugudesam.org/



> రాష్ట్రంలో జరుగుతున్న నిరంకుశ పాలనకు చంద్రబాబు ప్రవేశపెట్టిన ప్రధానమైన మహిళా సాధికారిక, యువతకు భరోసా, రైతు సుభిక్షమే నిర్ణయంగా తీసుకున్న మేనిఫెస్టోను ప్రజలందరూ స్వాగతిస్తున్నారు
>
> – పరిటాల సునీత, మాజీ మంత్రి

## స్పీకర్ తమ్మినేని చేసిన వ్యాఖ్యలను ఖండించిన పార్థసారథి



చంద్రబాబుపై స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్థసారథి మాట్లాడుతూ తమ్మినేని చేసిన వ్యాఖ్యలు స్పీకర్ పదవికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఉన్నతమైన పదవులు ఉండి రాజకీయ బిక్ష పెట్టి మంత్రి స్థానం కల్పించిన చంద్రబాబునాయుడుపై వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ నుండి నాయకుడిగా ఎదిగారని విషయం మరిచిపోకూడదని. గతంలో ఆయనపై జరిగిన దాడులను. ప్రస్తుతం వైసిపి పార్టీ నాయకులు చేస్తున్నదౌర్జన్యలు. దాడులను దృశ్య కేంద్రం చంద్రబాబుకు బ్లాక్ కామాండో ఇచ్చింది అని అన్నారు. రాజమహేంద్రవరం నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించడంతో పాటు మేనిఫెస్టో ప్రవేశపెట్టిన ఆరు పథకాలకు ప్రజలు జేజేలు పలుకడంతో వైసిపి నాయకులుపై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని తీవ్రంగా ఖండించారు.

## టిడిపి మేనిఫెస్టోతో వైసిపిలో వణుకు మొదలైంది

గుంతకల్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ఆర్. పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పేదవాడి గుండె చప్పుడు తెలిసినా తమ అధినేత నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూసి ప్రత్యర్థి వైసీపీలో వణుకు మొదలైందని గుంతకల్లు తెలుగు మహిళలు సమక్షంలో అధినేత నారా చంద్రబాబు నాయుడు, పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగు మహిళా నాయకూరాలు /నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకై అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన ప్రధానమైన మహిళా సాధికారిక, యువతకు భరోసా, రైతు సుభిక్షమే నిర్ణయంగా తీసుకున్న మేనిఫెస్టోను రాష్ట్రంలోని ప్రజలందరూ



స్వాగతిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి, తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అమలుచేసి ప్రజాభిస్తాం నెరవేరేందుకై ప్రతి ఒక్క మహిళ నాయకురాలు. మహిళ కార్యకర్త నియోజకవర్గంలోని మహిళకు అర్థమయ్యే విధంగా తెలియజేసి చంద్రబాబుని మరొక్క సారి ముఖ్యమంత్రి చేసుకోవాలి పిలుపునిచ్చారు.

## టిడిపితో మహిళా సంక్షేమానికి పెద్దపీట

మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మహానాడు వేదికగా రాష్ట్ర భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ప్రవేశ పెట్టడంపై రాజంపేట నియోజకవర్గంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ టిడిపి



కార్యాలయంలో వద్ద చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## టిడిపితోనే బీసీలకు న్యాయం

మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఎన్నికల ప్రణాళికకు బీసీలు, రైతులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ సాధికార సమితి నాయకులతో కలిసి వడ్డే వెంకట్ టవర్ క్లాక్ సెంటర్ నుంచి ఎన్టీఆర్ కూడలి వరకు



భారీ ర్యాలీ నిర్వహించి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

## చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్పీకర్‌పై చర్యలు తీసుకోవాలి




అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి ఏపీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాంపై చర్యలు తీసుకోవాలని కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులుకి ఫిర్యాదు చేసిన కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ లోకల్ సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయచౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకుడు మోరెపల్లి మల్లికార్జున, మండల కన్వీనర్, క్లస్టర్ ఇంచార్జ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి టిడిపికి రెండు కళ్ళు



సంక్షేమం అభివృద్ధి టిడిపికి రెండు కళ్ళు లాంటివని కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన ప్రభుత్వాలు ప్రజలకు మంచి పరిపాలన అభివృద్ధి చేస్తాయని కానీ వైసిపి ప్రభుత్వం మాత్రం ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు.



చిత్తూరులో టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబు బ్లాక్ కమాండోస్ తీసేస్తే ఫినిష్ అంటూ తమ్మినేని సీతారాం చేసిన వ్యాఖ్యలపై చిత్తూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తదితరులు

## ఆదోనిలో ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం



ఆదోని టిడిపి నియోజకవర్గంలో టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో జాతీయ టిడిపి అధ్యక్షులు చంద్రబాబు ఇటీవల రాజమహేంద్రవరం మహానాడులో మహిళల కోసం మహిళా సాధికారిక కింద మహిళలకు, రైతులకు, నిరుద్యోగికి, మేలు జరిగే విధంగా పథకాలను టిడిపి మ్యానిఫెస్టో ప్రకటించిన సందర్భంగా ఎన్టీఆర్‌కి, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు, రైతులు తదితరులు.

## ఫుడ్ పాయిజన్ అయినవారిని పరామర్శించిన టిడిపి నాయకులు



ఎస్ఆర్ఐటి కాలేజీలో ఫుడ్ పాయిజన్ అయిన వారిని అమరావతి హాస్పిటల్ కి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించిన శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, బుక్కరాయసముద్రం మండలం ఎక్స్ జెడ్పిటిసి రామలింగారెడ్డి, అనంతపురం పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య తదితరులు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

> సాహసమే ఆయన ఊపిరి. ధైర్యమే ఆయన వజ్రాయుధం. ప్రయోగాలు, నూతన సాంకేతికతలను తెలుగు సినీపరిశ్రమకి పరిచయం చేసిన డేరింగ్ అండ్ డేషింగ్ సూపర్ స్టార్ కృష్ణ గారి జయంతి సందర్భంగా ఆయన స్మృతిలో నివాళులు అర్పిస్తున్నాను. - నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



## బీసీ నాయకులు టిడిపి జాతీయ అధ్యక్షుడికి కృతజ్ఞతలు



శ్రీకాళహస్తి పట్టణంలో పెళ్లి మండపం వద్ద బుధవారం తెలుగుదేశం బీసీ నాయకులు మహానాడులో జరిగిన మహా సభలో బీసీలకు ప్రత్యేక చట్టం కల్పిస్తామని హామీ ఇచ్చిన జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చిత్రపటానికి బీసీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు గురువారెడ్డి, ఉమేష్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేక విమర్శలు చేస్తున్న ఎమ్మెల్యే



రాజమహేంద్రవరంలో జరిగిన టిడిపి మహానాడు సక్సెస్‌ను చూసి ఓర్వలేక పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మతిభ్రమించి విమర్శలు చేస్తున్నారని అల్లూరి జిల్లా కొయ్యూరు టిడిపి మండల అధ్యక్షుడు గొలిసింగి. సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి తోట. దొరబాబు విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు ప్రజలమధ్య తిరగని ముఖ్యమంత్రి ఇప్పుడు మంగళగిరిలో పట్టాలు ఇస్తున్నామంటూ రైతులను రెచ్చగొట్టే కొత్త డ్రామాకు తెరతీసిన వైసిపి ప్రభుత్వం మంగళగిరిలో నారా లోకేష్ బాబుని ఎలాగైనా ఓడించాలని ఒకే ఒక ఉద్దేశంతో పేదలకు పట్టాలు అంటూ డ్రామాలాడుతున్నారన్నారు.

పాడేరు నియోజవర్గంలో ఇప్పటివరకు గడపగడపకు తిరిగిన ఎమ్మెల్యే ఒక్క గడపైనా కట్టించావా కనీసం నీ సొంత ఊరిలో అయినా ఒక్క గడప అయినా ఇప్పటికీ పూర్తి చేసావా అని ఎద్దేవా చేసారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పసుపు కుంకుమ ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి ఇచ్చామని, ఇప్పుడు మీరు ఆసరా అంటూ ఒకరికే ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కోర్రు రాంమూర్తి, సీనియర్ నాయకుడు వై. వరహాల బాబు మండల ఎస్టీసేల్ కార్యదర్శి కోర్రు పుల్లయ్య, పాల్గొన్నారు

## చందబ్రాబు చిత్రపటానికి పాలాభిషేకం



ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళా నాయకురాలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల రాజమండ్రి పట్టణంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో మేనిఫెస్టో లో మహిళామూర్తులపై వరాల జల్లు కురిపించిన చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటామని మహిళా నాయకురాలు అన్నారు.

## టిడిపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు పీరుకట్ల



కాంగ్రెస్ నాయకులు పీరుకట్ల సీతబాబు, ఆయన వర్గీయులు తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం బూర్జ మండల కేంద్రంలో శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు మరియు ఆమదాలవలస నియోజకవర్గం ఇంచార్జ్ కూన రవి కుమార్ సమక్షంలో తెలుగు దేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు మాజీ ఎంపీటీసీ గేదెల శాంతరావు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి పార్టీ అభివృద్ధికి పాటు పడతామన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రం ఎంతో నష్టపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధంగా టీడీపీ మేనిఫెస్టో



భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధంగా మహిళలకు టీడీపీ మేనిఫెస్టులో పెద్దపీట వేసిన మాజీ సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటానికి బుధవారం ఉద్దండ్రాయునిపాలెంలో దళిత జేఏసీ నేత పులి చిన్న ఆధ్వర్యంలో మహిళలు పాలాభిషేకం చేశారు. ఆడబిడ్డకు నెలకు రూ. 1500, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తామని చంద్రబాబు ప్రకటించడం మహిళలకు ఊరటనిచ్చే వన్నారు. అమరావతి రైతులు, రైతుకూలీల నిరసన దీక్షా శిబిరం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకటే రాజధాని ఒకటే అమరావతి అంటూ నినాదాలు చేశారు.

## తీహార్ జైల్లో పెట్టినా ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తా: అఖిలప్రియ



ప్రజల మధ్య తిరగకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే తనపై కేసులు పెట్టారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. ఎన్ని ఆటంకాలు కల్పించినా ప్రజలకు ఎప్పటికీ అండగా ఉంటానని తెలిపారు. తీహార్ జైలులో పెట్టినా సరే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తానని అఖిలప్రియ ధీమా వ్యక్తం చేశారు. ఏవీ సుబ్బారెడ్డి తన చున్నీ లాగారంటూ ఫిర్యాదు చేస్తే తననే అరెస్టు చేసి జైలులో పెట్టారని విమర్శించారు.

## టిడిపి మేనిఫెస్టోతో బీసీల చిరకాల కోరిక తీరింది



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో బీసీలకు రక్షణ చట్టం కల్పిస్తూ మేనిఫెస్టో ప్రకటించడం పట్ల తెలుగు దేశం పార్టీ బీసీ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. సూళ్లూరుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్, పూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, పార్లమెంటు నియోజకవర్గ దేవాంగ సాధికార కన్వీనర్ మునిరాజ, రజక సాధికార కమిటీ సభ్యులు రమణయ్య, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు రాము, దొరవారిసత్రం మండల బీసీ నాయకులు పాముంజి శ్రీనివాసులు, మీజూరు వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు పెద్దపీట వేసిన చరిత్ర టిడిపిది



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బలహీన వర్గాల రక్షణ కోసం చట్టం తీసుకువస్తానని టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంపై రాష్ట్ర టిడిపి యువ నాయకులు, బీసీ సాధికార సమితి నూర్ భాషా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ మీరాభాయ్ హర్షం వ్యక్తం చేసారు. బుధవారం కడియం మండలంలోని మురమండలో ఆయన మాట్లాడారు. మహానాడు సందర్భంగా రాజమండ్రిలో టిడిపి విడుదల చేసిన మేనిఫెస్టోలో బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలని పార్టీ అధ్యక్షుడు అచ్చెం నాయుడు, కొల్లు రవీంద్ర, రెడ్డి సుబ్రమణ్యంతో సహా పలువురు బీసీ నేతలు ప్రతిపాదించడంతో వెంటనే చంద్రబాబు నాయుడు ఆమోదించడం హర్షణీయం అన్నారు.

బీసీలకు పెద్దపీట వేసి రాజ్యాంగ పదవులు కట్టబెట్టిన చరిత్ర టిడిపి అని కొనియాడారు. టిడిపికి ఎప్పుడు బీసీలు అండ దండగా ఉన్నారని చెప్పారు. బీసీలకు రక్షణ చట్టం ద్వారా బడుగులు సమాజంలో వారు మరింత ముందుకు వెళ్లడానికి అవకాశం కలుగుతుందని, ఈ చట్టాన్ని ప్రతిపాదించిన చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## నాలుగేళ్ల పాలనలో ఏమున్నది గర్వకారణం?

జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తి చసుకొని అయిదవ ఏటా అడుగు పెట్టింది. ఈ నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం సాధించిన విజయాలు ఏమైనా ఉన్నాయా అంటే ఒకటి కూడా కనిపించదు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభించిన విధ్వంసక పాలన నాలుగేళ్లు కొనసాగుతూనే ఉన్నదని చెప్పాలి. ఈ నాలుగేళ్ల జగన్ పాలనలో సమాజంలోని ఏ వర్గం కూడా సంతోషంగా లేదని చెప్పటంలో ఎటువంటి అనుమానం లేదు. అధికారమే పరమావధిగా ఇప్పటివరకు సాగిన జగన్ పాలనలో జనాభిప్రాయాలకు వీలు లేకుండా పోయింది. కుటుంబ పెద్దలు మాదిరిగా మాదిరి రాత్రికి రాత్రి నలుగురు సలహాదారులతో కూర్చొని నిర్ణయాలు తీసుకోవడం. వాటికి సంబంధించిన రాత్రికి రాత్రి జీఓలు తయారు చేయడం ఆనవాయితీగా మారింది. అప్పు చేయనిదే పూట గడవని పరిస్థితి దాపురించింది. రాజధాని పేరుతో ప్రారంభించిన మూడు ముక్కలాట ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టారు. పన్నులు వేయటానికి ఉన్న అవకాశాలన్నీ అన్వేషించి చెత్త పన్ను, ఆ పన్ను, ఈ పన్ను అంటూ ప్రజలకు ఊపిరాడకుండా చేశారు. నిత్యవసర సరుకుల ధరలు రెండింతలు పెరిగి ప్రజల జీవనస్థితి గతులను మరింతగా దిగజార్చిందని చెప్పాలి. సంక్షేమం పేరుతో జరుగుతున్న అన్ని ఇన్ని కావు. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చేటప్పటికి అమలులో ఉన్న పథకాలుపేర్లు మార్చి ఇదంతా తమ ఘనతగా చాటుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంబించిన కుయుక్తుల కారణంగా 72 శాతం పూర్తి అయిన పోలవరం ప్రాజెక్టు అగిపోయింది.

ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను బతిమాలుకొని అధికారంలోకి వచ్చాక ఎన్నికల ప్రచార సమయంలో తాను చేసిన వాగ్దానాలను పూర్తిగా మరిచిపోయి ప్రజలను నిలువెత్తు మోసం చేశారు. మధ్య నిషేధం అంటూ ఆడపడుచుల ఓట్లు దండుకున్న జగన్ అధికారంలో వచ్చాక ప్రభుత్వాలు ఆధ్వర్యంలోనే మద్యం వ్యాపారం చేస్తూ కాపురాల్లో చిచ్చు మిగిల్చారు. తన అనుచర గణంతో తయారు చేయించిన నాసిరకం మద్యంను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. టిడిపి హయాంలో తీసుకొచ్చిన ఇసుకపాలసీని రద్దుచేసి కొత్త పాలసీ తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని సర్వనాశనం చేశారు. ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న 30 లక్షల మంది కార్మికులు అర్ధాకలితో అనుమతిస్తూ శావనార్ధాలు పెడుతున్నారు. ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పూర్తిగా కుంటుపడింది. కమిషన్ల కోసం పారిశ్రామిక వేత్తలను వేధించడాంతో జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయి. చంద్రబాబు హయాంలో యువతకు 5.60 ఉద్యోగాలు వస్తే జగన్ అధికారంలోకి వచ్చాక డిగ్రీలు, పీజీలు పూర్తి చేసుకున్న యువతకు భవిష్యత్తు లేకుండా పోయింది. ఈ ప్రభుత్వానికి కోర్టులంటే లెక్కలేదు. ప్రజాస్వామ్య వ్యవస్థల్ని ఖాతరు చేయదు. రాజకీయాలను రాజకీయాలు మాదిరిగా చూడకుండా వ్యక్తిగత ర కక్షతో ప్రతిపక్ష కార్యక్రమాలు అడ్డుకోవడం కోసం చీకటి జీఓలు చేస్తుంది. వాటిని కోట్లు కొట్టేయడంతో ఆ బాసుపాలవుతోంది. ప్రభుత్వ విధానాలలో లోపాలను ప్రశ్నించే గొంతులను అణిచివేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది.

---

## టిడిపి మినీ మేనిఫెస్టో.. జగన్ దుష్టపాలన అంతానికి తొలిమెట్టు

మహానాడు వేదికగా తెలుగుదేశం భవి ష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రకటిం చిన మినీ మేనిఫెస్టో జగన్ రెడ్డి దుష్టపా లనకు ముగింపు పలకబో తోంది. సంక్షేమం ప్రారంభమైందే ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీతో. చంద్రబాబు నాయుడు అధి కారంలోకి వచ్చాక సంక్షేమాన్ని మరింత పెంచి అభివృద్ధిని జత చేశా రు. సంక్షేమం అభివృద్ధి, సామా జిక న్యాయంతో తెలుగుదేశం తెలుగుదేశం ముందుకు వెళ్తుంటే.. లూటీ కోసం అప్పులు చేయడం, రాష్ట్రాన్ని దోచు కోవడమే అజెండాగా జగన్ రెడ్డి నాలు గేళ్లు పాలన సాగుతోందని పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. మహాశక్తి పథకంతో మహిళాశక్తి మహాశక్తిగా మారబోతోంది. గతంలో డ్వాక్రాను ప్రారంభించి మహిళాభివృద్ధి చేసి చూపింది చంద్రన్నే. స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏటా రూ.15వేలు అందిస్తాం. నెలకు రూ.1500 ఆర్థిక ప్రోత్సాహం అందించి గౌరవిస్తాం.

గతంలో దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించిన ఘనత చంద్రన్నదే. ఇప్పుడు ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చి జగన్ రెడ్డి పెంచిన గ్యాస్ ధరల నుండి విముక్తి కలిగించేందుకు నిర్ణయిం చారు. యువగళంతో నిరుద్యోగ యువ తకు నెలకు రూ.3వేల చొప్పున భృతి అందించి 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తాం. అన్నదాతలకు ఏటా రూ.20వేల చొప్పున అందించి రైతులకు అండగా నిలుస్తాం. సంపద సృష్టించడం తెలిసిన వారికే సంక్షేమం విలువ తెలుస్తుంది. చంద్రబాబు విజన్ 2020తో నాడు సృష్టించిన సంపద.. నేడు హైదరాబాద్ నగరాన్ని, డ్వాక్రా వ్యవస్థతో మహిళల్ని ప్రపంచ పటంలో నిలిపింది చంద్రన్నే. అదే స్ఫూర్తితో నేడు విజన్ 2047 రూపొందించారు. సంపద సృష్టించి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా కలిగిన నాయకుడు చంద్రబాబు మాత్ర మే. జనాభాలో సగం ఉన్నప్పటికీ జగన్ రెడ్డి లాంటి ప్రజావ్యతిరేక, అరాచక, దోపిడీ పాలనలో పాలనలో అనునిత్యం దాడులు, దౌర్జన్యాలు, హత్యలకు గురవుతూ, సంక్షేమ పథకాల్లో కోతలతో అన్యాయానికి గురవుతున్న బీసీలను రక్షించుకోవడం లక్ష్యంగా బీసీలకు రక్షణ చట్టానికి రూపకల్పన చేశారు. బీసీలకు సంక్షేమ పథకాల్లో ఎలాంటి అన్యాయం జరగకుండా రక్షణ చట్టంతో కాపాడుతాం. చట్టబద్ధంగా సబ్ ప్లాన్ నిధుల ఖర్చు చేయడం ద్వారా బీసీల అభ్యున్నతికి రక్షణ కల్పించడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం. తెలుగుదేశం పార్టీ ప్రకటిం చిన మేనిఫెస్టో చూసి జగన్ రెడ్డి ముఠాకు ముచ్చెమటలు పడుతున్నాయి. జగన్ రెడ్డి దుష్టపాలనను భూస్థాపితం చేసేది కూడా ఈ మేనిఫెస్టోనే. జగన్ రెడ్డి మాయ మాటలతో నవమోసాలకు గురైన ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ కలిగిస్తాం. అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి, నాన్నబుడ్డీలో రూ.70వేలు కొట్టేశారు. డ్రైవర్‌కు రూ.10వేలు ఇచ్చి, డీజిల్, పెట్రోల్, పోలీస్, ఆర్టీఓ జరిమానాలు పెంచి, మద్యం రేట్లు, కరెంటు ఛార్జీలు



మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు

పెంచి ఏడాదికి రూ.లక్ష కొట్టేస్తున్నాడు. నవ మోసాలతో ప్రజల్ని దోచేస్తున్నాడు. అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ లాంటి చంద్రబాబు పెట్టిన పెట్టిన 118 సంక్షేమ పథకాలు జగన్ రెడ్డి రద్దు చేశాడు. రూ.1.14 లక్షల కోట్ల బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీల నిధులు దారి మళ్లించారు. సంక్షేమం గురించి పచ్చి అబద్ధాలు చెబుతూ మరోసారి వంచించడం సాధ్యం కాదని జగన్ రెడ్డి గుర్తెరగాలి.

---

## వివేకా హత్య కేసులో దోషులకు శిక్షపడటం ఖాయం

దేశవ్యాప్తంగా వివేకానందరెడ్డి హత్యకే సు సంచలనకేసుగా పేరుపొందిందని, కేసుని దర్యాప్తు చేస్తున్నతీరు, సేకరించిన సాక్ష్యాలుసహా, ప్రతిఅంశాన్నిలోతుగా విశ్లేషించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కనిపెట్టామని సీబీఐ చెప్పి నప్పుడు వాస్తవాలు బయటకు వస్తు న్నాయి. దోషులకు శిక్షపడుతుందని దేశమంతా భావించిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు తెలిపారు. మంగళ గిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ "జగన్మోహన్ రెడ్డి పలుకుబడి, ప్రభావం, అధికారం ముందు సీబీఐ చేసిందంతా తుడిచి పెట్టుకు పోయిందా అన్న అనుమానం ప్రజలకు కలుగు తోంది. తననితాను కాపాడుకోవడానికే జగన్మోహన్ రెడ్డి, అవినాశ్ రెడ్డికి తాత్కాలింగా యాంటిసిపేటరీ బెయిల్ ఇప్పించు కోలిగేవరకు వెళ్లాడు. కానీ వివేకాహత్యకేసులో ముద్దాయిలుగా చెప్పబడుతున్నవారి పాత్రకు సంబంధిం చి తిరుగులేని సాక్ష్యాలు సీబీఐవద్ద ఉన్నాయి. ఇది వాస్తవం. 2019 మార్చి 14వతేదీ సాయంత్రం, అవినాశ్ రెడ్డి ఇంట్లో నిందితులందరూ కూర్చొని మాట్లా డుకోవడం, కదిరినుంచి గొడ్డలితెప్పిం చడం వంటివి గూగుల్ టేకౌట్ ద్వారా సీబీఐ కనిపెట్టింది . అవినాశ్ రెడ్డి ఫోన్ కాల్ లిస్ట్ బయటకు వచ్చింది. 2019 మార్చి15 అర్థరాత్రి 1.30 నిమిషాల నుంచి, తెల్లవారుజామున 5గంటల వరకు జరిగిన ఫోన్ సంభాష ణలు, వాట్సాప్ మెసేజ్ లు, వాట్సాప్ కాల్స్, ఫేస్ టైమ్ కాల్స్ వివరాలను ఐ.పీ.డీ.ఆర్ (ఇంటర్నేషనల్ ప్రొటోకాల్ డిటెయిల్డ్ రికార్డ్) ద్వారా సీబీఐ బయటపెట్టింది. వివేకానందరెడ్డి హత్యజరిగాక, ఘటనాస్థలానికి వెళ్లిన మొట్టమొదట వ్యక్తి అవినాశ్ రెడ్డి. ఆయన ఆదేశాల తోనే బాత్రూమ్ నుంచి మృతదేహాన్ని బెడ్ రూమ్ కి మార్చారు. రక్తపుమర కలు తుడిచేశారు. అక్కడి పని అమ్మాయి, వాచ్ మెన్ రంగయ్య ఇతరులు సీబీఐకి చెప్పిన వాంగ్మూలం, ఇతరసాక్ష్యా ల్లో ఇవన్నీ స్పష్టంగా ఉన్నాయి. వీటన్నింటినీ తలదన్నేలా జగ న్మోహన్ రెడ్డి మేనేజ్ మెంట్ పనిచేసిం దంటే ఆశ్చర్యంగా ఉంది. సకలశాఖల సలహాదారు సజ్జల గారు అవినాశ్ రెడ్డి శ్రీరామచంద్రుడు అంటున్నారు. సజ్జల



బోండా ఉమామహేశ్వరరావు

రాష్ట్రంలోని ఇతరచిన్నపిల్లల్నికాకుండా, తనమనవడినో, మనవరాలినో అడిగితే వివేకానంద రెడ్డిని అవినాశ్ రెడ్డే చంపాడని చెబుతారు. మే23న గౌరవ న్యాయస్థానం సుప్రీంకోర్టు అవినాశ్ రెడ్డి యాంటిసిపేటరీ బెయిల్ పై కొన్ని కామెంట్స్ చేసింది.

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి నాలుగేళ్ల పాలనతో ఏం ఒరగబెట్టారు. పేదలకు అన్నం పెట్టే రద్దు చేసి నియంతల వ్యవహరించారు. సంక్షేమ పథకాలంటూ పేదలపై అప్పులు భారాన్ని పెంచారు. ప్రత్యేక్ష హోదా సాధించడంలో పూర్తిగా విఫలమయ్యారు.

- గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అద్దంకి

## విద్యుత్ కోతలు అరికట్టాలని డిమాండ్



ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్ కోతలు అరికట్టాలని ప్రకాశం జిల్లా టీడిపి మైనార్టీ సెల్ సభ్యుడు షేక్ అత్తర్ హుస్సేన్ దాదా డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కంభం లో మీడియాతో మాట్లాడుతూ. ఇటీవల గిద్దలూరు నియోజకవర్గంలో అ ప్రకటిత విద్యుత్ కోతలు పెరిగిపోయాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చిన్నపాటి ఈదురు గాలులు వర్షానికే కరెంటు పోతుందని ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గమనించి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. వేసవి కాలం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఈ విషయాన్ని అధికారులు గమనించాలని అన్నారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



తెలుగుదేశం నిర్వహించిన మహానాడులో ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం టిడిపి మ్యానిఫెస్టో ప్రకటించిందని టిడిపి నాయకులు అన్నారు. మహిళా సాధికారిక కింద మహిళలకు మేలు జరిగే విధంగా పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని నందవరం తెలుగుదేశం పార్టీ మహిళలు అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున తెలుగు మహిళలు పాల్గొని చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా టిడిపి నాయకులను గెలిపించుకుంటామని మహిళలు వాగ్దానం చేశారు.

## చంద్రన్నకు పాలాభిషేకం చేసిన కుందుర్పి టిడిపి నాయకులు

కుందుర్పి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి ఆదేశాల మేరకు కుందుర్పి మండల కేంద్రంలో బుధవారం టిడిపి నాయకులు చంద్రన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చంద్రన్న మ్యానిఫెస్టో పేదలకు. మహిళలకు ఒక వరం అని టిడిపినాయకులు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం అన్నారు. వైసిపికి ప్రజలే బుద్ధి చెప్పే కాలం దగ్గర్లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు



జగన్ రెడ్డి అరాచక,విధ్వంసక, నరహంతక, అవినీతి, అభివృద్ధి నిరోధక పాలనకు నాలుగు ఏళ్లు పూర్తి అయ్యాయి. రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయింది. ప్రజలు అనేక కష్టాలు పడ్డారు. జగన్‌రెడ్డిని గద్దెదించి ప్రజా రంజక పాలన అందించటానికి చంద్రన్న రూపొందించిన మిని మేనిఫెస్టోను ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసీపీకి సింగిల్ డిజిట్ కే పరిమితం చేస్తామంటున్నారు...

- సయ్యద్ రఫీ టీడీపీ అధికార ప్రతినిధి.





## లండన్‌లో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



ఎన్నారై, టిడిపి యూకే టీమ్ సహకారంతో టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి ఆధ్వర్యంలో లండన్ నగరంలో అన్నగారి శతజయంతి వేడుకలు, టీడీపీ మినీ మహానాడు వేడుకలు అంబరాన్ని అంటాయి
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన.పంజాబీ డోలే నృత్యాలు, బాణా సంచా వేడుకలు మరియు శత జయంతికి సూచికగా 100 ఎన్టీఆర్ ఆకారంలో అభిమానులు చేసిన మానవహారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాగే యూకేలో సిటీ వైడ్ తెలుగు యువత అనౌన్స్ చేసి తెలుగుయువత క్యాలెండర్ విడుదల చేసారు

## జగన్ పాలనంతా అవినీతి, అరాచకాలు: గోరంట్ల



జగన్ అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. జగన్ నాలుగేళ్ల పాలనలో విధ్వంసం పెరిగిపోయిందన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌కు మూడోసారి శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. జగన్‌కు మళ్లీ పెళ్ళి గుర్తుకొచ్చిందని విమర్శించారు. న్యాయ వ్యవస్థను. మీడియాను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబాయ్‌ను హత్య చేయించిన జగన్‌కు ప్రత్యేక భద్రత కావాలా? అని ప్రశ్నించారు. జగన్ నేరస్థుడన్నారు. జగన్ ఎర్రగడ్డకు వెళ్లతానన్న భయంతో వణికిపోతున్నాడని విమర్శించారు. ఎంపీ భరత్‌కు మతిపోయిందన్నారు. ఎంపీ భరత్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని వదిలేసి రాజమండ్రి నియోజకవర్గానికే పరిమితమయ్యాడన్నారు. సవాల్ విసురుతున్నానని.... పోలీసులు లేకుండా వైసీపీ నేతలు బయట తిరగగలరా? అని ప్రశ్నించారు. మద్యం విధానంతో జనం డబ్బు దోచుకుంటున్నాడని ఆరోపించారు.

## చంద్రబాబు మాట మహిళలకు వరాల మూటే



తూర్పు గోదావరి జిల్లాలో జరిగిన మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టో పథకాలు మహిళలకు వరాల మూటని రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి అన్నారు. పేదలను ధన వంతులను చేస్తామని. మహిళలకు ఉపయోగపడే పథకాలను మహానాడులో మినీ మ్యానిఫెస్టో ద్వారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ పిలుపు మేరకు మాలే విజయలక్ష్మి ఆధ్వర్యంలో రాజమండ్రిలోని రాజమహేంద్రవరం సిటీ టిడిపి కార్యాలయం వద్ద చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తెలుగు మహిళలు పాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలే విజయలక్ష్మి మాట్లాడుతూ అంచనాలకు మించి ఊహించని రీతిలో ప్రకటించిన ఆరు పథకాలు అందరికీ చాలా మేలు కలుగచేస్తాయన్నారు. ఇవన్నీ రాబోయే ఎన్నికల్లో పార్టీని తిరుగులేకుండా అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. అదును చూసి విసిరిన పథకాల బాణాలు వైసీపీని చిత్తు చిత్తు చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. మహిళలు, యువత, రైతులు, పేదలు, బీసీ వర్గాలు ఈ పథకాలకు కచ్చితంగా పట్టం కట్టితీరుతారన్నారు.


ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో పలు నగదు బదిలీ పథకాలు అందిస్తున్నా అవన్నీ సగానికిపైగా లబ్ధిదారుల కోతలతో నడుస్తున్నాయని, ఈ తరుణంలో ఆంక్షలు, నిబంధనల సాకులు లేకుండా ఎంతమంది పిల్లలుంటే అంత మందికి తల్లికి వందనం కింద ఏడాదికి రూ. 15వేలు ఇస్తాననీ సంతోషకరమన్నారు. పెరిగిన గ్యాస్ ధరలు, చదువుల భారంతో సతమతమవుతున్న పేద కుటుంబాలు తాజా పథకాలతో ఒడ్డున పడడమే కాకుండా జీవితాలను బాగుచేసి తీరుతాయని వివరించారు.

## మాజీ పార్లమెంట్ సభ్యుడు బొడ్డేపల్లి రాజగోపాలరావుకు టీడీపీ నివాళులు

శ్రీకాకుళం మాజీ పార్లమెంట్ సభ్యులు బొడ్డేపల్లి రాజగోపాలరావుకు తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. బుధవారం శ్రీకాకుళం, ఆముదాలవలస నియోజకవర్గంల పరిధిలోని కొత్తరోడ్ జంక్షన్ లో స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవ మరియు విగ్రహావిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఆముదాలవలస మాజీ శాసనసభ్యులు కూన రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ధోని రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్న, ఆ ఆలోచన చేస్తాడని నమ్ముతున్నా. ఎన్‌సీసీ రివ్యూ ప్యానెల్‌లో ధోనితో కలసి పని చేశా. క్రీడల్లో మాదిరి ఇతర విషయాల్లోనూ చురుగ్గా ఉంటారు. ఇతరులతో సులువుగా కలిసిపోతారు. - ఆనంద్ మహేంద్ర



# రెజ్లర్ల నిర్బంధంపై 'వరల్డ్ రెజ్లింగ్' ఖండన

### నిషేధిస్తామని హెచ్చరిక

యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ రెజ్లర్లను నిర్బంధించడాన్ని ఖండించింది. ఎన్నికలు సకాలంలో జరగకపోతే డబ్ల్యుఎఫ్ఐని నిషేధిస్తామని హెచ్చరించింది. రెజ్లర్ల డిమాండ్లపై ఇంత జరుగుతున్నా కనీస స్పందన లేకపోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తంచేసింది. మైనర్ సహా పలువురు మహిళా రెజ్లర్‌లను లైంగికంగా వేధించినందుకు డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలని రెజ్లర్లు డిమాండ్ చేస్తున్నారు.
ఔత్సాహిక రెజ్లింగ్ క్రీడకు అంతర్జాతీయ గవర్నింగ్ బాడీ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యుడబ్ల్యు). మంగళవారం జంతర్ మంతర్‌లో తమ నిరసన సందర్భంగా భారతదేశపు అగ్రశ్రేణి రెజ్లర్లను నిర్బంధించడాన్ని ఖండించింది. జాతీయ ఫెడరేషన్ డబ్ల్యుఎఫ్ఐ ఎన్నికలను నిర్ణీత సమయంలో నిర్వహించడంలో విఫలమైతే దానిని సస్పెండ్ చేస్తామని స్పష్టంచేసింది. పలువురు మహిళలను లైంగికంగా వేధించాడనే ఆరోపణలపై రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా



ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు చేస్తున్న నిరసనపై ప్రపంచ సంస్థ దృష్టిపెట్టింది. "రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) అధ్యక్షుడు దుర్వినియోగం, వేధింపుల ఆరోపణలపై రెజ్లర్లు నిరసన వ్యక్తం చేస్తున్న భారతదేశంలోని పరిస్థితిని చాలా నెలలుగా యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఆందోళనతో పరిశీలిస్తోందని యుడబ్ల్యుడబ్ల్యు ఒక ప్రకటనలో తెలిపింది. డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడిని ప్రారంభ దశలోనే పక్కన పెట్టారని. ప్రస్తుతం ఇన్‌ఛార్జ్‌గా లేరని సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా, సంగీతా ఫోగట్ సహా ఒలింపిక్, ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేతలను పోలీసులు ఈడ్చుకెళ్లిన క్రూర దృశ్యాలు. మహిళా 'మహాపంచాయత్' కోసం కొత్త పార్లమెంటు భవనం వైపు కవాతు చేస్తున్నప్పుడు రెజ్లర్లు, వారి మద్దతుదారులు భద్రతా వలయాన్ని ఉల్లంఘించినప్పుడు వారిపట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు దేశవ్యాప్తంగా విమర్శలు ఎదురవుతున్నాయి. గత రెండుమూడు రోజుల్లో జరిగిన సంఘటనలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయని నిరసన ప్రదర్శనను ప్రారంభించినందుకు రెజ్లర్లను పోలీసులు అరెస్టు చేసి తాత్కాలికంగా అదుపులోకి తీసుకున్నారు. వారు ఒక నెలకు పైగా నిరసనలు చేస్తున్న స్థలాన్ని కూడా అధికారులు క్లియర్ చేశారు. యుడబ్ల్యుడబ్ల్యు మల్లయోధుల పట్ల ప్రవర్తించడం, నిర్బంధించడాన్ని గట్టిగా ఖండిస్తుందని, ఇప్పటివరకు జరిగిన పరిశోధనల ఫలితాలు లేకపోవడం పట్ల ఇది నిరాశను వ్యక్తం చేసింది. ఆరోపణలపై సమగ్రమైన, నిష్పక్షపాత దర్యాప్తు జరపాలని యుడబ్ల్యుడబ్ల్యు సంబంధిత అధికారులను కోరింది.

## 16 ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడి




నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ) కార్యకర్తలకు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలు, ఆసుపత్రులపై ఏకకాలంలో మంగళూరుతో పాటు పుత్తూరు, బెల్తంగడి, ఉప్పినంగడి, వేణూరు, బంట్వాళాల్లో సోదాలు జరిగాయి. నిషేధిత సంస్థ అయిన పీఎఫ్ఐ కార్యకర్తలకు చెందిన దక్షిణ కన్నడ జిల్లాలో కనీసం 16 చోట్ల జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం దాడులు నిర్వహించినట్లు పిటిఐ వర్గాలు పేర్కొన్నాయి. 2022 జులై 12న బిహార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీపై దాడి చేసేందుకు నిషేధిత సంస్థ పన్నిన కుట్రపై దర్యాప్తులో భాగంగా ఈ దాడులు జరిగినట్లు అధికారులు తెలిపారు. 2022 సెప్టెంబర్‌లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, ఇతర దర్యాప్తు సంస్థలు పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాపై రౌండ్ దాడులు నిర్వహించాయి. కర్ణాటక సహా ఎనిమిది రాష్ట్రాల్లో దీన్ని చేపట్టారు. దాడుల సమయంలో పీఎఫ్ఐకి అనుసంధానించిన కనీసం 60 మంది వ్యక్తులు 'ప్రివెంటివ్ కస్టడీ'గా అభివర్ణించబడ్డారు.

## స్కూల్ ఉద్యోగాల కుంభకోణ నిందితుడి అరెస్టు

పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో జరిగిన అక్రమ నియామకాలకు సంబంధించి నిందితుడు సుజయ్ కృష్ణ భద్రను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసినట్లు ఒక అధికారి తెలిపారు. "కాళీఘాట్ ఎర్ కాకు" (కాళీఘాట్ నుంచి అంకుల్)గా ప్రసిద్ధి చెందిన భద్రను మంగళవారం రాత్రి ఈ స్కామ్‌పై కొనసాగుతున్న విచారణకు సంబంధించి ఇక్కడి ఇడి కార్యాలయంలో 12 గంటల పాటు గ్రిల్లింగ్ చేసిన తర్వాత అరెస్టు చేశారు. 'విచారణ సమయంలో అతను మా అధికారులకు సహకరించలేదు. ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించిన కొన్ని సంబంధిత ప్రశ్నలకు సమాధానాలు పొందడానికి చాలా ప్రయత్నించామని ఇడి అధికారి తెలిపారు. గత వారం కేంద్ర దర్యాప్తు సంస్థ నోటీపై చేయడంతో భద్ర ఈడీ ఎదుట హాజరయ్యారు.

## జడ్జీల రాజకీయ నియామకాలపై మార్గదర్శకాలు

### సుప్రీంకోర్టుకు న్యాయవాదుల ఫోరం వినతి




పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులు రాజకీయ నియామకాలకు తగిన మార్గదర్శకాలను రూపొందించాలని న్యాయవాదుల ఫోరం సుప్రీంకోర్టుకు బుధవారం విజ్ఞప్తి చేసింది. వారెటువంటి రాజకీయ నియామకాలను పదవీ విరమణ అనంతరం రెండేళ్లలోపు స్వీకరించకుండా న్యాయమూర్తులు నిషేధించాలని న్యాయవాదుల ఫోరం కోరింది
న్యాయమూర్తులు (రిటైర్డ్) రంజన్ గొగోయ్, ఎస్. అబ్దుల్ నజీర్‌లు వరుసగా రాజ్యసభ సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా నియామకాన్ని ఫోరం ప్రశ్నించింది. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం దెబ్బతినకుండా లేదా అణగదొక్కబడేలా చూడాల్సిన అవసరాన్ని పేర్కొంటూ, పదవీ విరమణ చేసిన రెండేళ్లలోపు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు రాజకీయ నియామకాలను ఆమోదించకుండా నిషేధించాలని న్యాయవాదుల ఫోరమ్ కోరింది. అయోధ్య తీర్పును వెలువరించిన ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలో భాగమైన న్యాయమూర్తులు (రిటైర్డ్) రంజన్ గొగోయ్, ఎస్. అబ్దుల్ నజీర్‌లను వరుసగా రాజ్యసభ సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా ఎలా నియమించడాన్ని ఫోరం పిటిషన్‌లో ప్రస్తావించింది.

## ముగ్గురు ఉగ్రవాదులు అరెస్టు

జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వెంబడి భారీ ఆయుధాలు, మాదక ద్రవ్యాలతో పాటు ముగ్గురు ఉగ్రవాదులను బుధవారం ఆర్మీ అరెస్టు చేయడంతో చొరబాటు ప్రయత్నాన్ని విఫలమైంది. 10 కిలోల శక్తిమంతమైన ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఈడి)ని కూడా కలిగి ఉన్న ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించినప్పుడు సరిహద్దు కంచె సమీపంలో కాల్పులు జరిపి అరెస్టు చేసినట్లు రక్షణ ప్రతినిధి తెలిపారు. ఈ కాల్పుల్లో ఆర్మీ జవాన్‌తో పాటు ఒక ఉగ్రవాది గాయపడ్డారు. పోలీసులతో పాటు సైన్యం జరిపిన జాయింట్ ఆపరేషన్‌లో, మే 30, 31 రాత్రి చెడు వాతావరణం, భారీ వర్షాలను సద్వినియోగం చేసుకొని, ముగ్గురు నలుగురు ఉగ్రవాదులు పూంచ్ సెక్టార్‌లోని నియంత్రణ రేఖపై కంచెను దాటడానికి ప్రయత్నించినప్పుడు అడ్డగించామని జమ్మూ- ఆధారిత ఆర్మీ పీఆర్ఓ లెఫ్టినెంట్ కల్నల్ దేవేందర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి




మధ్యప్రదేశ్‌లోని హర్దా జిల్లాలో బుధవారం కారు చెట్టును ఢీకొని మంటలు చెలరేగడంతో ఒక మహిళ సహా నలుగురు వ్యక్తులు మరణించారు. మృతులు వర్కల చరె?డ గ్రామానికి చెందిన అఖిలేష్ కుష్వాహ, గోలు చౌదరి, రాకేష్ కుష్వాహ, అతని భార్య శివానిగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తిమర్ని హెల్త్ కమ్యూనిటీ సెంటర్‌కు తరలించారు. తదుపరి విచారణలు కొనసాగుతున్నాయి.

## బ్రిజ్ భూషణ్ సింగ్‌పై చర్చకు అయోధ్య మఠాధిపతుల ర్యాలీ

అగ్రశ్రేణి భారతీయ రెజ్లర్లు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపించిన బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌కు మద్దతుగా, ఆయన లైంగిక నేరాలకు వ్యతిరేకంగా అయోధ్య నుంచి మఠాధిపతులు ర్యాలీ చేయనున్నారు. జూన్ 5న జరిగే ర్యాలీకి దేశమంతటా ఆతిథ్యం లభిస్తుందని, సీనియర్ సాధువులు దీనిని పిలిచారని సింగ్ సహాయకుడు సుభాష్ సింగ్ తెలిపారు.

ప్రపంచం

చైతన్యరథం

https://www.telugudesam.org/



అక్రమ వలసదారులకు అమెరికాలో జన్మించే చిన్నారులకు లభించే పౌరసత్వ హక్కును నేను అధికారంలోకి వస్తే రద్దు చేస్తాం. వాస్తవానికి ఇది అమెరికా రాజ్యాంగానికి విరుద్ధం. పుట్టిన పిల్లల తల్లిదండ్రుల్లో ఒకరికి అమెరికా పౌరసత్వం లేదా చట్టపరంగా అమెరికాలో నివసించే హక్కు ఉండాల్సిందే.

- డొనాల్డ్ ట్రంప్

# మాస్కోపై ఆగని డ్రోన్ దాడులు

## బెల్గొరోడ్‌లో కాల్పులు, నలుగురికి గాయాలు

## చమురుశుద్ధి కర్మాగారంలో అగ్నిప్రమాదం

బెల్గొరోడ్ పట్టణంలోని షెల్లింగ్‌లో నలుగురు గాయపడ్డారని రష్యాలోని బెల్గొరోడ్ రీజియన్ గవర్నర్ చెప్పారు. ఉక్రెయిన్ డ్రోన్ దాడి రష్యా చమురు శుద్ధి కర్మాగారంలో అగ్నిప్రమాదానికి కారణమైందని స్థానిక గవర్నర్ పేర్కొన్నారు. క్రెయిన్ డ్రోన్ దాడి రష్యా చమురు శుద్ధి కర్మాగారంలో అగ్నిప్రమాదానికి కారణమైందని స్థానిక గవర్నర్ పేర్కొన్నారు. మాస్కోలోని భవనాలపై దాడి చేయడానికి ఉక్రెయిన్ డ్రోన్లను పంపిందని రష్యా ఆరోపించిన ఒకరోజు తర్వాత రష్యాలోని క్రాస్నోడార్ ప్రాంత గవర్నర్ అఫిప్స్కీ ఆయిల్ రిఫైనరీలో అగ్నిప్రమాదానికి డ్రోన్ కారణమని చెప్పారు. వెంటనే మంటలు ఆరిపోయాయని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని గవర్నర్ వెనియామిన్ కొండ్రాటీవ్ తెలిపారు. అఫిప్స్కీ రిఫైనరీ నల్ల సముద్రం ఓడరేవు నోవోరోసిస్క్ నుంచి పెద్ద దూరంలో లేదు. ఈ నెలలో అనేక సార్లు దాడి చేసిన మరో రిఫైనరీకి సమీపంలో ఉంది. కాగా, ఉక్రెయిన్‌కు ఉత్తరాన ఉన్న రష్యాలోని



బెల్గొరోడ్ ప్రాంత గవర్నర్, రష్యన్ పట్టణంలోని షెబెకినోలో ఫిరంగి దాడిలో కనీసం ఒక వ్యక్తి గాయపడ్డాడని చెప్పారు. ఈ దాడికి క్రైవ్ కారణమని ఆయన ఆరోపించారు. రష్యా లోపల ఎవరు దాడులను ప్రారంభించారనే దానిపై తక్షణ సమాచారం లేదు. అయితే ఉక్రెయిన్ నగరాలపై దాని సొంత బాంబు దాడుల తీవ్రతను పెంచుతూనే, ఇటీవలి వారాల్లో కైవ్ అనేక దాడులకు పాల్పడినట్లు మాస్కో ఆరోపించింది. ఉక్రెయిన్ అధికారుల ప్రకారం, మంగళవారం కైవ్‌లో రష్యా డ్రోన్ దాడుల్లో ఒకరు మరణించారు. నలుగురు గాయపడ్డారు - అయితే ఉక్రెయిన్‌పై ఆకాశం రాత్రిపూట నిశ్శబ్దంగా ఉంది.

ఉక్రెయిన్ మంగళవారం మాస్కోపై డ్రోన్ దాడికి బాధ్యత నిరాకరించింది. రష్యాలో జరిగిన దాడులకు కైవ్ ఎప్పుడూ బహిరంగంగా బాధ్యత వహించలేదు. ఉక్రెయిన్ దాడి తర్వాత యూరోపియన్ 'వ్యూహాత్మక మేల్కొలుపు' కోసం ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ పిలుపునిచ్చారు ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేయడం ద్వారా భద్రతా వాతావరణం పూర్తిగా మారిందని ఫ్రాన్స్ అర్థం చేసుకున్న నేపథ్యంలో తూర్పు ఐరోపా దేశాలకు భరోసా ఇవ్వడానికి ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ దౌత్యపరమైన ఒత్తిడి తీసుకొస్తున్నారు.

బుధవారం స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావాలో భద్రతా ఫోరమ్‌లో ప్రసంగిస్తూ, మాక్రాన్ "వ్యూహాత్మక మేల్కొలుపు" కోసం పిలుపునిచ్చా రు. రొమేనియాలో 1,250 ఫ్రెంచ్ దళాలను, ఎస్టోనియాలో 300 మందిని పోస్ట్ చేయడంతో సహా నాటో యొక్క తూర్పు పార్శ్వాన్ని రక్షించడానికి ఫ్రాన్స్ చేసిన పనిని హైలైట్ చేస్తారు. . ఉక్రెయిన్‌కు యుద్ధ ట్యాంకుల సరఫరాను అన్‌లాక్ చేయడంలో ఫ్రెంచ్ పాత్రను కూడా అతను నొక్కిచెప్పనున్నారు.

## మాజీ ప్రథమ మహిళ రోసలిన్ కార్టర్‌కు మతిమరుపు



అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్, ప్రథమ మహిళ రోసలిన్ కార్టర్‌కు చిత్తవైకల్యం (మతిమరుపు) ఉందని ఆమె కుటుంబం మంగళవారం ప్రకటించింది. ఆమెకు ఇప్పుడు 95 సంవత్సరాలు. జిమ్మీ కార్టర్‌కు 98 ఏళ్లు. వారిద్దరూ ఈ యేడాది ప్రారంభం నుంచి ధర్మశాలలో ఉంటున్నారు. ఆమె తన భర్తతో కలిసి ఇంట్లో సంతోషంగా జీవిస్తున్నారని, తనకిష్టమైన వారితో ఆనందంతో గడుపుతున్నారని ధర్మశాల కేంద్రం ప్రకటించింది. ఇంతకుమించి వివారలందించలేదు. కార్టర్ అనేక చిన్న ఆసుపత్రి బసల తర్వాత ఫిబ్రవరిలో గృహ ధర్మశాల సంరక్షణను ప్రారంభించారు. ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ నిత్యం కార్టర్ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నారు. గత వారం జార్జియాలోని నార్‌క్రాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో, మాజీ అధ్యక్షుడిని సత్కరిస్తూ, కార్టర్ మాజీ రాయబారి ఆండ్రూ యంగ్ గత నెలలో కార్టర్ ఎంతో ఉత్సాహంగా కనిపించారు. కార్టర్ దంపతులిద్దరూ గత 70 ఏళ్లుగా ఎంతో అన్యోన్యంగా కలిసి జీవిస్తున్నారని ఆయన మనవడు జాసన్ కార్టర్ తెలిపారు.

## కొసావోకు మరిన్ని నాటో బలగాలు

సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదం మధ్య సెర్బ్ జాతికి చెందిన నిరసనకారులతో జరిగిన ఘర్షణల్లో 30 మంది శాంతి పరిరక్షకులు గాయపడిన తర్వాత ఉత్తర కొసావోకు నాటో 700 అదనపు దళాలను మోహరిస్తోంది. వెస్టర్న్ బాల్కన్స్ కోసం కార్యాచరణ రిజర్వ్ ఫోర్స్ నుంచి మరో 700 మంది సైనికులను మోహరించాలని నిర్ణయించుకున్నామని నాటో ప్రధాన కార్యదర్శి జెన్స్ స్టోల్టెన్‌బర్గ్ మంగళవారం నార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోర్‌తో చర్చల తర్వాత ఓస్లోలో విలేకరులతో అన్నారు. కొసావోలో సెర్బ్‌లతో జరిగిన ఘర్షణల్లో కనీసం 30 మంది నాటో సైనికులు గాయపడ్డారు. కొసావో సెర్బ్‌లు పోలీసులతో ఘర్షణ పడడంతో సెర్బియా సైన్యాన్ని అప్రమత్తం చేసింది. అవసరమైతే పరిస్థితులను బట్టి మోహరించడానికి వీలుగా రిజర్వ్ దళాల అదనపు బెటాలియన్‌ను కూడా సంసిద్ధంగా ఉంచుతామని స్టోల్టెన్‌బర్గ్ తెలిపారు. ఒక బెటాలియన్ సాధారణంగా 300 నుంచి 1,000 మంది సైనికులుంటారు. హంగేరీ, ఇటలీకి చెందిన 30 మంది




శాంతి భద్రతలకు గాయపడ్డారని నాటో తెలిపింది. సెర్బియా పాలనకు వ్యతిరేకంగా వేర్పాటువాద జాతి అల్బేనియన్లు తిరుగుబాటు చేసినప్పుడు 1998లో కొసావోలో వివాదం చెలరేగింది. తరువాత వారు క్రూరమైన అణిచివేతతో ప్రతిస్పందించారు. దాదాపు 13,000 మంది ప్రజలు, ఎక్కువగా అల్బేనియన్లు మరణించారు. 1999లో నాటో సైనిక జోక్యం సెర్బియా భూభాగం నుంచి వైదొలగవలసి వచ్చింది. దాంతో శాంతి పరిరక్షక మిషన్ స్థాపనకు మార్గం సుగమం చేసింది. కొసావో యొక్క 2008 స్వాతంత్ర్య ప్రకటనను గుర్తించడానికి సెర్బియా నిరాకరించింది.

## పుతిన్ అరెస్టుకు దక్షిణాఫ్రికా విపక్షం డిమాండ్



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ దేశంలో జరగనున్న బ్రిక్స్ సదస్సుకు హాజరైతే అరెస్టు చేయాల్సిందిగా దక్షిణాఫ్రికా ప్రధాన ప్రతిపక్ష పార్టీ డెమొక్రటిక్ అలయన్స్ (డీఏ) డిమాండ్ చేసింది. దక్షిణాఫ్రికా దేశంలో అడుగు పెడితే, పుతిన్‌ను అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుకు అప్పగించడం ద్వారా దక్షిణాఫ్రికా తన బాధ్యతలను నెరవేర్చేలా చూడాలని డీఏ లక్ష్యంగా పెట్టుకుంది.

## దలైలామా పట్ల చైనా వైఖరి బహిర్గతం



బౌద్ధమత గురువు దలైలామాకు వ్యతిరేకంగా పూర్తి స్థాయి 'స్మెర్ క్యాంపెయిన్' ప్రారంభించడంలో చైనా మోసపూరిత వ్యూహాలను ఒక నివేదిక బహిర్గతం చేసింది. వీడియోలను మార్చడం, తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం ద్వారా, చైనా కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్యాత్మిక నాయకుడి ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఎనిమిదేళ్ల బాలుడితో దలైలామా ఉన్న దృశ్యాలను సీసీపీ ఎలా కత్తిరించి, తప్పుడు దిక్కులను వ్యాప్తి చేసిందని నివేదిక ప్రశ్నించింది.

## శ్రీలంకకు మరో బిలియన్ డాలర్ల భారత్ సాయం

అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థిక దివాలా దిశలో పయనించిన శ్రీలంకకు తొలి నుంచి భారత్ చేయూత నిస్తూనే ఉంది. మానవతా దృక్పథంతో ఐఎంఎఫ్ వద్ద గ్యారంటీ సంతకం కూడా చేసింది. ఇదే నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించేలా మరో యేడాది పాటు ఇదే తరహా సాయం అందించాలని నిర్ణయించుకుంది. ఇందుకు సాక్ష్యంగా మంగళవారం శ్రీలంక ఆర్థిక శాఖ సహాయ మంత్రి శేషన్ సేమసింఘే సమక్షంలో భారత్ చేసుకున్న ఒప్పందంపై సంతకాలు చేసింది. ఈ ఒప్పందం వల్ల మరో యేడాది పాటు ఔషధం, ఆహారం, ఇతర నిత్యావసరాల సేకరణ కోసం బిలియన్ డాలర్ల భారతీయ క్రెడిట్ సౌకర్యాన్ని ఉపయోగించుకునేలా చేస్తుంది. ఆర్థిక సంక్షోభంతో తీవ్రంగా దెబ్బతిన్న ద్వీప దేశానికి చాలా అవసరమైన ఆహారం, మందులు, ఇతర అవసరమైన వస్తువులను సేకరించడంలో సహాయం చేయడానికి భారతదేశం మంగళవారం శ్రీలంకకు తన బిలియన్ క్రెడిట్ లైన్‌ను మరో సంవత్సరం పొడిగించింది. గత ఏడాది మార్చిలో బిలియన్ డాలర్ల క్రెడిట్ సౌకర్యం కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), శ్రీలంక ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో భారతదేశం శ్రీలంకకు క్రెడిట్ లైన్‌ను విస్తరించింది.